# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 7 | ఎడిటర్ : అయితాబత్తుల రాజశేఖర్ | గురువారం 27 ఫిబ్రవరి 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amlapuram Vol:10 Issue : 7 27-02-2025 Thursday Edirtor : AITHABATHULA RAJASEKHAR Pages : 8 Rs: 5/-




కుటుంబ చిత్రాలతో ఉన్న చేనేత వస్త్రాన్ని లోకేష్‌కు బహూకరించిన అభిమాని

3 లో..



# హరహర.. మహాదేవా

- ముగిసిన కుంభమేళా
- చివరి రోజు హెలికాప్టర్లతో భక్తులపై 20 టన్నుల పూలను జల్లిన ప్రభుత్వం
- కుంభమేళాకు 65 కోట్ల మందికి పైగా వచ్చారన్న యూపీ ప్రభుత్వం
- భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభా కంటే ప్రయాగ్‌రాజ్‌కు ఎక్కువ మంది వచ్చారని వెల్లడి

కుంభమేళా చివరి రోజు 1.32 కోట్ల భక్తుల పుణ్యస్నానాలు

వార్త 5లో..

## ఏపీకి కేంద్రం నిధులకు గ్రీన్ సిగ్నల్..

**అమరావతి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మహాశివరాత్రి సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక మూలధన సాయం కింద రూ. 397 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులు మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టుల కోసం వినియోగించుకోవచ్చు. కేంద్రం మొత్తం రూ. 2,530 కోట్లు కేటాయించగా, మొదటి విడతలో ఆరు రాష్ట్రాలకు రూ. 615 కోట్లు మంజూరు చేసింది. ఇందులో అధిక భాగం, అంటే రూ. 397 కోట్లు (64.55%) ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే కేటాయించింది.



**నిధుల కేటాయింపు**

కేంద్ర ప్రభుత్వం కేరళ, మధ్యప్రదేశ్, గోవా, అస్సాం, హిమాచల్‌ప్రదేశ్‌లతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక సాయం అందించింది. అయితే మొత్తం కేటాయించిన నిధుల్లో అత్యధిక భాగం ఏపీకి రావడం రాష్ట్రానికి మంచి అవకాశం అని అధికారులు తెలిపారు. ఈ నిధులతో అవసరమైన నిర్మాణాలు చేపట్టేందుకు ఆయా శాఖలు వినియోగించుకోవచ్చు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం సీఎస్ఎస్ (కేంద్ర ప్రాయోజిత పథకాలు) కింద ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 1,000 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులను రెవెన్యూ, వ్యవసాయ పద్దుల కింద మార్చి తొలి వారంలో రాష్ట్ర ఖాతాలో జమ

- తరువాయి 2లో..

## ఏపీలో యువతకు ఉపాధి అవకాశాలు

### ఏపీ ప్రభుత్వం వర్క్ ఫ్రం హెూం పథకం: అమలు దిశగా కీలక సర్వే



**అమరావతి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కసరత్తు మొదలుపెట్టింది. ముఖ్యంగా, వర్క్ ఫ్రం హెూం విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఈ విధానం అమలు పై సర్వేలు ప్రారంభించింది. ఇంటింటికి వెళ్లి, ప్రజల నుంచి సమీక్ష తీసుకుని, వివిధ సమస్యలను అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**ఏపీలో యువత కు ఉపాధి అవకాశాలు - ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలు కోసం వర్క్ ఫ్రం హెూం విధానం మొదటిసారి అధికారికంగా

- తరువాయి 2లో..

## ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం



**అమరావతి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం పోలింగ్ జరగనుంది. ఉమ్మడి గుంటూరు-కృష్ణా, తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాలతో పాటుగా.. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి నుంచి టీడీపీ తరుపున ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ఏపీటీఎఫ్ అభ్యర్థికి టీడీపీ, జనసేన పార్టీలు మద్దతు ప్రకటించాయి. వైసీపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంది. గురువారం

- తరువాయి 2లో..

## పోసాని కృష్ణ మురళి అరెస్ట్



**అమరావతి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలుగు సినీ నటుడు, దర్శకుడు పోసాని కృష్ణ మురళిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు రాయదుర్గంలోని మై హెూమ్ భుజా అపార్ట్మెంట్‌లో అరెస్ట్ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన పోసాని, టీడీపీ, జనసేన నాయకులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో, ఆయనపై ఏపీ వ్యాప్తంగా

- తరువాయి 2లో..

## నేడు స్కూళ్లకు సెలవు



**అమరావతి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్‌లో %మీాజ% ఎన్నికల నేపథ్యంలో కొన్ని జిల్లాల్లో విద్యాసంస్థలకు రేపు (ఫిబ్రవరి 27) సెలవు ప్రకటించారు. ముఖ్యంగా గుంటూరు-కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గం, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం, విశాఖపట్నం-విజయనగరం-శ్రీకాకుళం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా అక్కడి అన్ని స్కూళ్లకు సెలవు ఇవ్వాలని జిల్లా విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయంతో పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు మూతపడనున్నాయి.

**తల్లిదండ్రులు అసంతృప్తి**

అయితే, అన్ని జిల్లాల్లో సెలవు ప్రకటించలేదని, కొంతమంది విద్యార్థులు, తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో

- తరువాయి 2లో..



## రాజారెడ్డి ఐ సెంటర్‌ను ప్రారంభించిన జగన్

**అమరావతి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన పులివెందుల పర్యటనలో భాగంగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన రాజారెడ్డి ఐ సెంటర్ ను ప్రారంభించారు. ఈ ఆస్పత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన కంటి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జగన్ స్వయంగా కంటి పరీక్షలు చేయించుకుని, ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను పరిశీలించారు.

**అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు**

ఈ కొత్త ఐ సెంటర్ ద్వారా



- తరువాయి 2లో..

## శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు భక్తులు తాకిడి

### శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు: ఏడో రోజు ఉత్సవాల ఘనత



**అమరావతి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

శ్రీశైలము లోని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరం అద్భుతంగా సాగుతున్నాయి. ఈ మహా ఉత్సవాలు ప్రతి ఏడాదీ పండుగల జోషును తీసుకొని

- తరువాయి 2లో..



# సంపాదకీయం

## ఏఐపై నియంత్రణ ఎలా?

**కృత్రిమ మేధ అభివృద్ధి వడివడిగా సాగుతోంది. రెండు మూడేళ్ల క్రితం మొదలైన ఛాట్ జీపీటీ వంటి లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లకు డీప్‌సీక్ రూపంలో చైనా కంపెనీ సవాలు విసిరింది. ఇదే సమయంలో ఏఐ టెక్నాలజీలపై నియంత్రణ ఎలా అన్న చర్చ కూడా జోరుగా సాగుతోంది. ప్యారిస్‌లో ఇటీవలే ముగిసిన ఏఐ శిఖరాగ్ర సమావేశంలోనూ ఈ అంశం ప్రబలంగా వినిపించింది.**

దౌత్య వేత్తలు, రాజకీయనేతలు, టెక్ కంపెనీ సీఈవోలు పాల్గొన్న ఈ సమా వేశానికి భారత్, ఫ్రాన్స్ ఉమ్మడిగా అధ్యక్ష స్థానాన్ని వహించాయి. అయితే ఏఐ టెక్నాలజీల నియంత్రణ విషయంలో ఈ సమావేశం ఏకాభిప్రాయానికి రాకపోయింది సరికదా... అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తరువాత మారిన రాజకీయ పరిస్థితులకు అద్దంపట్టేలా బోలెడన్ని విభేదాలు బయటపడ్డాయి.

ప్రభావరీత్యా చూస్తే గతంలో మనం సాధించిన టెక్నాలజీ ఘనతల కంటే ఏఐ భిన్నమైనది. అందుకే ప్రధాని మోదీ ఏఐ నియంత్రణకు అంతర్జాతీయ స్థాయిలో సమష్టి ప్రయత్నం జరగాలనీ, ప్రమాణాల నిర్ధారణతో పాటు, మానవీయ విలువల పతనం జర క్కుండా, ప్రమాదాలను నివారించేలా, నమ్మకం పెంచేలా చూడాలనీ పిలుపునిచ్చారు.

**పొంచివున్న ప్రమాదాలు**

ఈ సమష్టి బాధ్యత కార్యాచరణలో తొలి అడుగుగా ఈ సమావేశం 'ఇన్‌క్లూజివ్ అండ్ సస్టెయినబుల్ ఏఐ' అనే దౌత్యపరమైన ప్రక టనను చేర్చింది. అయితే ఏఐ రంగంలో అగ్రగాములుగా ఉన్న రెండు దేశాలు యూఎస్, యూకే ఈ డిక్లరేషన్‌పై సంతకాలకు నిరాకరించాయి. ఏఐలో వినూత్న, సృజనాత్మక ఆవిష్కరణలకు సాయం చేసే అంతర్జాతీయ నియంత్రణ వ్యవస్థ అవసరమనీ, ఏఐని గొంతు నొక్కేది కాదనీ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌స ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం గమనార్హం. మరోవైపు ఆ ప్రకటన జాతీయ భద్రతపై ఏఐ ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోలేదని యూకే భావించింది. శిఖరాగ్ర సమావేశం ముగిసే సమయానికి ఏఐ భద్రత, నియంత్రణ విషయంలో ప్రపంచం రెండుగా విడిపోయింది!

కృత్రిమ మేధ చాలా ఏళ్ల నుంచే మనకు పరిచయం. అయితే ఇటీవలి కాలంలో వచ్చిన మార్పులు జనరల్ పర్పస్ ఏఐ అందు బాటులోకి వచ్చేలా చేసింది. ఈ జనరల్ పర్పస్ ఏఐ టూల్స్ రక రకాల పనులు చేయగలవు. ఏఐ ఏజెంట్లు స్వతంత్రంగా కంప్యూ టర్లను ఉపయోగించుకుని ప్రాజెక్టులు పూర్తి చేయగలవని ప్యారిస్ లోనే విడుదలైన ఒక నిపుణుల నివేదిక స్పష్టం చేయడం గమనించాల్సిన అంశం. ఈ సామర్థ్యం ఒకరకంగా వరం, ఇంకో రకంగా శాపం. భారత్, ఇతర దేశాలకు చెందిన స్వతంత్ర టెక్నాలజీ నిపు ణులు ఈ నివేదికను సిద్ధం చేశారు.

ఏఐతో వచ్చే ప్రమాదాలు కొన్నింటి గురించి మనకు ఇప్పటికే తెలుసు. స్కాములకు ఉపయోగపడటం వీటిల్లో ఒకటి. అనుమతు ల్లేకుండా సున్నితమైన విషయాల ఫొటోలు తీయడం, కొంతమంది ప్రజలు, లేదా అభిప్రాయాలకు వ్యతిరేకంగా వివక్ష, వ్యక్తిగత గోప్య తకు భంగం, విశ్వసనీయత వంటివి ఏఐ తీసుకొచ్చే ప్రమాదాల్లో కొన్ని మాత్రమే. ఉద్యోగాల కోత, ఏఐ ఆధారిత హ్యాకింగ్, బయలా జికల్ దాడులు కూడా సాధ్యమని ప్యారిస్‌లో విడుదలైన 'ఏఐ సేఫ్టీ రిపోర్టు' స్పష్టం చేసింది. కొన్ని ఏఐ మోడళ్లను పరీక్షించే క్రమంలో అవి జీవ, రసాయన ఆయుధాలను పునరుత్పత్తి చేయగలవనీ, సరికొత్త విష పదార్థాలను డిజైన్ చేసేందుకు సాయపడగలవనీ తెలిసింది.

ఏఐ టెక్నాలజీలపై నియంత్రణ కావాలంటే... ముందుగా వాటితో వచ్చే ప్రమాదాలపై స్పష్టమైన అంచనా ఉండాలి. అలాగే ఆ ప్రమాదాలను అధిగమించేందుకు, పరిశీలించేందుకు ఉన్న మార్గాలూ తెలిసి ఉండాలి. ఇది చాలా పెద్ద పనే. ఈ వ్యవస్థలను అటు వైద్య పరికరాల్లో, ఇటు సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో, ఇంకోవైపు ఛాయాచిత్రాలను సృష్టించడంలో వాడే అవకాశాలు ఉన్నాయి.

కాబట్టి ఏఐ డెవలపర్లకు గానీ, వినియోగదారులకు గానీ ఈ ఏఐ వ్యవస్థలను పూర్తిస్థాయిలో ఎలా వాడుకోవచ్చో తెలిసే అవకాశాలు తక్కువ. ఫలితంగా ఏఐ టెక్నాలజీల నియంత్రణ ఒక సవాలుగా మారుతుంది. జనరల్ పర్పస్ ఏఐలో మార్పులు ఊహించలేనంత వేగంగా జరిగిపోతున్న నేపథ్యంలో విధాన రూపకర్తలు, నియంత్రణ చేసేవారికి కూడా ఏఐ ప్రమాదాలకు సంబంధించిన సాక్ష్యాలు వెతుక్కోవడమూ కష్టమవుతుందని ఏఐ సేఫ్టీ రిపోర్టు తెలిపింది. ఏతావతా, ఏఐ నియంత్రణను ముందుకు తీసుకెళ్లే పరిస్థితులు ప్రస్తుతానికైతే లేవు.

**నియంత్రణా? సృజనా?**

ఏఐ ఇప్పుడు ఓ పాత చర్చను మళ్లీ లేవనెత్తింది. సృజన, నియంత్రణలో ఏది అవసరమన్న చర్చపై ప్యారిస్ సమావేశంలోనే అమెరికా తన వైఖరిని స్పష్టం చేసింది. సృజనను అడ్డుకుంటుందంటే ఏ టెక్నా లజీ నియంత్రణనూ తాము అనుమతించబోమని తెలిపింది. ఏఐ విషయంలో పోటీ పడుతున్న టెక్ కంపెనీల వైఖరి కూడా ఇదే. భారత్ కూడా చిన్న మార్పుతో విషయాన్ని అంగీకరించింది. ప్రధాని మోదీ 'పాలన అంటే కేవలం ప్రమాదాలను మేనేజ్ చేయడం కాదు. సృజనాత్మకతను ప్రోత్సహించడం, దాన్ని విస్తృత ప్రయోజనాల కోసం ఉపయోగించడం' అని అనడంలో ఈ తేడా స్పష్టమవుతోంది. ట్రంప్ అధ్యక్షతన మళ్లీ శిలాజ ఇంధనాల వైపు మళ్లే ఆలోచన చేస్తున్న అమెరికా... ప్యారిస్ సమావేశం సిద్ధం చేసిన సస్టెయినబిలిటీ స్టేట్ మెంట్‌పై సంతకం చేయలేదు. ఎందుకంటే ఏఐ అభివృద్ధికి చాలా విద్యుత్తు అవసరమవుతుంది. ఏఐ వ్యవస్థలను పెద్ద స్థాయిలో ఉపయోగించడం మొదలుపెడితే శిలాజ ఇంధనాలకు దూరంగా వెళ్లేందుకు ప్రపంచ దేశాలు చేస్తున్న ప్రయత్నాలకు గండిపడినట్లే! వాతావరణ మార్పులకూ, ఏఐకీ మధ్య సంబంధం ఏమిటంటే... ఇదేనని చెప్పాలి.

టెక్నాలజీకీ, నియంత్రణకూ మధ్య ఉన్న సంబంధం కూడా చాలా పాతదే. గతంలో చాలా టెక్నాలజీల విషయంలో నియంత్రణ అవసరమైంది. స్టెమ్ సెల్ పరిశోధన, క్లోనింగ్, జీనో ట్రాన్స్‌సప్లాంటేషన్ (జంతు అవయవాలను మనుషులకు అమర్చడం), ఇంటర్నెట్, సోషల్ మీడియా వంటి అనేక టెక్నాలజీలకు నియంత్రణ అవస రమైంది. అయితే ఏఐ వీటన్నింటి కంటే భిన్నమైంది. ఇది ఒక టెక్నాలజీ కాదు.

వేర్వేరు టెక్నాలజీలు, అప్లికేషన్ల సమ్మేళనం. కాబట్టి వీటిల్లో దేన్ని నియంత్రించాలన్నది ముందుగా నిర్ణయించుకోవాలి. రెండో కీలకమైన ప్రశ్న ఎవరిని నియంత్రించాలి అన్నది! టెక్నాలజీని అభివృద్ధి చేసే సంస్థనా? టెక్నాలజీ సాయంతో అప్లికేషన్లు అభివృద్ధి చేసేవారినా? వాటిని వాడే వారినా? ఇవన్నీ అస్పష్టమైన అంశాలు. ఇంటర్నెట్ ఆధారిత కంటెంట్‌కు సంబంధించి ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రశ్నలే ఏఐ విషయంలోనూ వస్తున్నాయి.

**మూడు సూత్రాలు**

1942లో ప్రసిద్ధ సైన్స్‌ఫిక్షన్ రచయిత ఐజాక్ అసిమోవ్ రోబోటిక్స్‌కు సంబంధించి మూడు సూత్రాలను ప్రతిపాదించారు. 'మనిషిని రోబో గాయపరచకూడదు' అన్నది తొలిసూత్రం. మనిషి ఇచ్చే ఆదేశాలను పాటించాల్సిందిగా రోబోలకు చెబుతూనే, తొలి సూత్రానికి విరుద్ధంగా ఉండే ఆదేశాలను పాటించవద్దని రెండో సూత్రం స్పష్టం చేస్తుంది. చివరిదైన మూడో సూత్రం ప్రకారం, ఒక రోబో తన అస్తిత్వాన్ని కాపాడుకోవాలిబీ ఎప్పటివరకూ అంటే, తొలి రెండు సూత్రాలకూ విరుద్ధం కానంత వరకు!

ఈ మార్గదర్శక సూత్రాల ఆధారంగా ఏఐ టెక్నాలజీలకు వర్తించే కొన్ని విస్తృత సూత్రాలను నిర్ణయించడం, ఎప్పటికప్పుడు ఈ టెక్నా లజీ ద్వారా వచ్చే లాభాలు, ప్రమాదాలను బేరీజు వేస్తూండటం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరం.

## కేఆర్ఎంబీ సమావేశానికి హాజరుకాని ఏపీ అధికారులు

**నేడు మరోమారు భేటీకావాలని నిర్ణయం**
**హైదరాబాద్ జలసౌధలో ముగిసిన కృష్ణానది యాజమాన్య బోర్డు సమావేశం**
**ఏపీ అధికారుల గైర్హాజరుతో రేపు మరోమారు భేటీకావాలని నిర్ణయం**

అమరావతి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశం ముగిసింది. హైదరాబాద్ జలసౌధలో కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్‌జైన్ నేతృత్వంలో భేటీ జరిగింది. అయితే ఈ సమావేశానికి ఏపీ అధికారులు హాజరు కాలేదు. తెలంగాణ నుంచి నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికారులు




హాజరుకాకపోవడంతో గురువారం మరోమారు సమావేశం కావాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ అధికారులు హాజరుకాకపోవడంపై రాహుల్ బొజ్జా అసంతృప్తి వ్యక్తం చేశారు. బోర్డు సమావేశం ఏర్పాటు చేస్తే ఉద్దేశపూర్వకంగానే వారు రాలేదని అన్నారు. తమ వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపాలని కోరారు. పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి నుంచి నీటిని ఆపినా ఆంధ్రప్రదేశ్ మల్యాల నుంచి తీసుకుంటోందని చెప్పారు. మల్యాల నుంచి ఏపీ నీటిని తీసుకోకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. సాగర్ కుడికాలువ నుంచి తీసుకునేవి 5,000ల క్యూసెక్కులకు తగ్గించాలన్నారు. మరోవైపు శ్రీశైలం, సాగర్ నుంచి మే వరకు తమకు 55 టీఎంసీల నీరు కావాలని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. శ్రీశైలం, సాగర్ నుంచి మే వరకు తమకు 63 టీఎంసీల నీరు కావాలని తెలంగాణ కోరింది.

### మొదటి పేజీ నుంచి

## ఏపీకి కేంద్రం నిధులకు గ్రీన్ సిగ్నల్..

చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడంతోనే ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. డీఐఎల్ఆర్ఎంపీ (డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్) కింద అందిన నిధులను భూమి రికార్డుల డిజిటలైజేషన్, రెవెన్యూ రికార్డుల ఆధునికీకరణ, 12 అంకెల విశిష్ట సంఖ్య వంటి ప్రాజెక్టులకు ఉపయోగించనున్నారు. ఏపీ ప్రభుత్వం ముందుగా ఖర్చు చేసిన నిధులను సీఎస్ఎస్ కింద తిరిగి క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంటుంది.

**నేతల పాత్ర**

ఆంధ్రప్రదేశ్‌కు ఈ నిధులు కేటాయించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రెవెన్యూ స్పెషల్ సీఎస్ ఆర్.పి. సిసోడియా, సీసీఎల్ఏ జయలక్ష్మిల చొరవ ప్రముఖంగా పనిచేసింది. ప్రత్యేక సహాయ నిధుల కింద ఏపీకి భారీగా నిధులు రావడం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడనుంది.కేంద్రం ప్రకటించిన ఈ నిధులు ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో మేలు చేస్తాయి. మౌలిక సదుపాయాలు, భూసంబంధిత ప్రాజెక్టులు, వ్యవసాయ అభివృద్ధికి వీటిని సద్వినియోగం చేసుకోవడం రాష్ట్ర ప్రభుత్వంపై ఆధారపడి ఉంది. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహాయ నిధులు ఎప్పుడూ కీలకమైనవే. ఈసారి అధిక భాగం ఏపీకి కేటాయించడం రాష్ట్రానికి గొప్ప అవకాశమని చెప్పొచ్చు. గత వారం అమిత్ షా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు ?608.08 కోట్ల సహాయ నిధులను ఆమోదించింది, గత సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్రంగా ప్రభావితమైన ఆంధ్రప్రదేశ్.

## ఏపీలో యువతకు ఉపాధి అవకాశాలు

సర్వే దశకు చేరుకుంది. ఈ సర్వే ద్వారా, ప్రజలలో ఈ విధానం అమలు పై స్పందన, వారి అభిప్రాయాలు, సవాళ్లు, మరియు అవసరాలను గుర్తించడం ముఖ్యంగా లక్ష్యం.

**సర్వే విధానం**

ప్రభుత్వం 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల వయస్సు కలిగిన వర్గం ప్రజలకు ప్రధానంగా ఉపాధి అవకాశాలను కల్పించడానికి ఈ సర్వేను నిర్వహిస్తోంది. ప్రతి ఇంటికి సచివాలయ సిబ్బంది వెళ్లి, వర్క్ ఫ్రం హోం అమలుపై వివరాలు సేకరిస్తున్నారు. వారి ఇంటి వద్ద ఇలాంటి పనులను చేయడానికి ఉన్న సౌకర్యాలు, సమస్యలు, మరియు మద్దతు గురించి కూడా సమాచారాన్ని తీసుకుంటున్నారు.

**సర్వే ద్వారా సేకరించే వివరాలు**

ఈ సర్వేలో సేకరించబడుతున్న సమాచారం కీలకమైనవి. వాటిలో ప్రధానంగా: ఇంటింటికి వెళ్లి వారు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు లేదా కాదు. ఉపాధి అవకాశాలు సంబంధించి వారి అభిప్రాయాలు. బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ మరియు దాని స్పీడ్ గురించి వివరాలు. గదుల కొరత, పని చేసే వాతావరణం ఎలా ఉండాలి అన్న విషయాలు. ప్రైవేట్ భవనాలు అందుబాటులో ఉన్నాయా లేదా, లేదా కళాశాలలు వంటి కేంద్రాల ఏర్పాట్లు అవసరమా అన్న అంశాలు.

**సర్వే పూర్తి అయ్యాక తీసుకునే చర్యలు**

ఈ సర్వే పూర్తయిన తర్వాత, సర్వే ద్వారా సేకరించిన వివరాలు ఆధారంగా ప్రభుత్వం కార్యాచరణను ఖరారు చేస్తుంది. ఇది వర్క్ ఫ్రం హోం విధానానికి సంబంధించి పోషక సదుపాయాలు కల్పించడం, అవసరమైన విద్యార్హతలు, ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేయడం మొదలైన వాటిపై నిర్ణయాలు తీసుకుంటుంది.

**తదుపరి చర్యలు**

ఇంటింటికి సర్వే పూర్తయిన తర్వాత, సర్వే ద్వారా సేకరించిన వివరాలను ప్రాసెస్ చేసి, ప్రభుత్వం ఈ పథకం అమలు విషయంలో తుది నిర్ణయాలు తీసుకుంటుంది. వర్క్ ఫ్రం హోం ప్రక్రియకు అనుగుణంగా, ప్రభుత్వానికి పూర్తి కార్యాచరణ ప్లాన్ ఉంటుంది. తదుపరి, ప్రైవేట్ ఐటీ సంస్థలు, ఇతర ప్రత్యేక సంస్థలు మరియు ప్రభుత్వ శాఖల తో సంప్రదింపులు ప్రారంభించి, స్థానిక స్థాయిలో ఉద్యోగాలు కల్పించడం, నిర్బంధాల నివారణ చేయడం వంటి చర్యలు తీసుకుంటారు.

**ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాట్లు**

ప్రభుత్వం వర్క్ ఫ్రం హోం విధానాన్ని విస్తరించడానికి ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటుచేసే అంశం పైన దృష్టి సారించనుంది. ఉదాహరణకి, ఒకే ప్రాంతంలో మహిళలు మరియు పరిమిత వయస్సు కలిగిన వ్యక్తులు ఎక్కువగా వర్క్ ఫ్రం హోం చేయడానికి సుముఖంగా ఉంటే, అక్కడ ప్రత్యేక వర్క్ సెంటర్లు ఏర్పాటు చేయవచ్చు.

**భవిష్యత్తులో ఈ పథకం యొక్క ప్రాముఖ్యత**

ఈ వర్క్ ఫ్రం హోం విధానం, వచ్చే కాలంలో ఆధునిక తరాల వృత్తి జీవితం లో కీలక పాత్ర పోషించవచ్చు. డిజిటల్ టెక్నాలజీ ఆధారంగా ఇళ్ల నుండి ఉద్యోగాలు చేయడం, ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడంలో చాలా కీలకమైన మార్గంగా ఉంటుంది. దీంతో ప్రభుత్వానికి ప్రముఖ అభివృద్ధి చొప్పించే అవకాశం ఉంది.

**ఉపాధి అవకాశాలు**

ఈ విధానం ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగిపోతాయి. ముఖ్యంగా ఉద్యోగాల లో కలిపించే సమస్యలు తగ్గాయి, అలాగే ప్రైవేట్ సంస్థలు, బడ్జెట్ లో ఎక్కువ సామర్థ్యాలు పెరిగే అవకాశం ఉంది.

## ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు వరకూ పోలింగ్ జరగనుంది. మార్చి 3న కౌంటింగ్ నిర్వహిస్తారు. మార్చి 8వ తేదీ నాటికి మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఐదు జిల్లాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల కోసం 739 మంది అధికారులు, 148 అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు, 295 ఓపీవోలు,148 మంది మైక్రో అబ్జర్వర్లు, 123 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి గుంటూరు – కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గం విషయానికి వస్తే.. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న కేఎస్ లక్ష్మణరావు.. పీడీఎఫ్ నుంచి మరోసారి పోటీ చేస్తున్నారు. ఇక కూటమి నుంచి టీడీపీ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ బరిలో ఉన్నారు. బరిలో 25 మంది వరకూ అభ్యర్థులు ఉన్నప్పటికీ ప్రధానంగా పోటీ వీరిద్దరి మధ్యే ఉండే అవకాశం ఉంది. ఈ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,47,116గా ఉంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం, ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన సమయంలో పరిచయాలు ఆలపాటికి అనుకూలంగా ఉన్నాయి. పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడుసార్లు గెలిచి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండటం, అవినీతి ఆరోపణలు లేకపోవడం వంటివి లక్ష్మణరావుకు కలిసివస్తున్నాయి. ఉమ్మడి ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ విషయానికి వస్తే ప్రస్తుతం ఇళ్ల వెంకటేశ్వరరావు ఎమ్మెల్సీగా ఉన్నారు. అయితే ఈసారి పోటీ ప్రధానంగా పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవులు, ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మధ్యన ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈ పట్టభద్రుల నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,14,984గా ఉంది. బలమైన సామాజికవర్గం, కూటమి ఎమ్మెల్యేలు, కార్యకర్తల అండ, సోషల్ మీడియా ప్రచారం పేరాబత్తుల రాజశేఖరంకు కలిసివస్తోంది. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల మద్దతు, సామాజికవర్గం అండ రాఘవులకు సానుకూలంగా కనిపిస్తోంది. ఇక ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల విషయానికి వస్తే ఏపీటీఎఫ్‌కు చెందిన పాకలపాటి రఘువర్మ ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు. మరోసారి ఆయన బరిలో ఉన్నారు. గాదె శ్రీనివాసులునాయుడు (పీఆర్‌టీయూ), కోరెడ్ల విజయగౌరి (యూటీఎఫ్) నుంచి పోటీ చేస్తున్నారు. రఘువర్మకు టీడీపీ, జనసేన పార్టీలు మద్దతిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో మొత్తం 22,493 ఓట్లు ఉన్నాయి.

## పోసాని కృష్ణ మురళి అరెస్ట్

పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అరెస్టు**

పోసాని అరెస్ట్ వార్త బయటకు రాగానే ఆయన కుటుంబ సభ్యులు తీవ్రంగా స్పందించారు. ఏపీ పోలీసులు వైఖరి అన్యాయమని, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అరెస్టు చేశారని మండిపడ్డారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లి పోలీస్ స్టేషన్‌లో 352(2) 111 %=/ఔ% (3)5 బీఎన్ఎస్ యాక్ట్ 2023 సెక్షన్ల కింద పోసానిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు విచారణలో భాగంగానే రాయచోటి పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని ఏపీకి తరలించారు.

**పోసాని భవిష్యత్ ప్రస్థానం**

ఇక, గతంలో పోసాని రాజకీయాలకు ఆసక్తి చూపించినప్పటికీ, గత ఎన్నికల అనంతరం పూర్తిగా రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం జరిగిన అరెస్టు నేపథ్యంలో, పోసాని భవిష్యత్ ప్రస్థానం ఎలా ఉండబోతుందన్న దానిపై చర్చలు మొదలయ్యాయి. టీడీపీ %–% జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి అనుకూలంగా వ్యవహరించిన పలువురిపై విచారణలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పోసాని అరెస్టు రాజకీయ ప్రకంపనలు రేపుతోంది.

## నేడు స్కూళ్లకు సెలవు

సెలవు ఇచ్చే అంశంపై స్పష్టత లేకపోవడం వల్ల గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్సీ ఎన్నికలు జరగుతున్న జిల్లాల్లో మాత్రమే సెలవు ఉండగా, మిగతా ప్రాంతాల్లో సాధారణ విద్యా కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రభావం**

ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు తెలుస్తోంది. అధికారికంగా కొన్ని జిల్లాల్లోనే సెలవు ఉంటుందా? లేక అన్ని ప్రాంతాల్లోనూ వర్తిస్తుందా? అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, %మీజ% ఎన్నికల ప్రభావంతో పరీక్షలు రాసే విద్యార్థులు, ఉపాధ్యాయులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చే అవకాశం ఉంది. మీ ప్రాంతంలో స్కూల్ సెలవు ఉందో లేదో తెలుసుకునేందుకు స్థానిక అధికారులను సంప్రదించడం మంచిది.

## రాజారెడ్డి ఐ సెంటర్‌ను ప్రారంభించిన జగన్

కంటి సంబంధిత అన్ని రకాల సమస్యలకు సమాధానం అందించేందుకు అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేసినట్లు వైద్యులు వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే దృక్పథంతో ప్రభుత్వం అనేక వైద్య ప్రాజెక్టులను అమలు చేస్తోందని జగన్ పేర్కొన్నారు. కంటి వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తేవడమే తమ లక్ష్యమని, దీనివల్ల పేద ప్రజలకు పెద్ద స్థాయిలో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

**వైఎస్ రాజశేఖర రెడ్డి రూపాయి వైద్యుడిగా పేరు**

స్థానిక నేతలు మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రూపాయి వైద్యుడిగా పేరు తెచ్చుకున్నట్లు గుర్తు చేసుకున్నారు. ఆయన స్వయంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎనలేని కృషి చేశారని, ఆ స్ఫూర్తితోనే జగన్ ప్రజలకు ఆరోగ్య సేవలను విస్తృతంగా అందిస్తున్నారని అన్నారు. పులివెందులలో ప్రారంభమైన ఈ రాజారెడ్డి ఐ సెంటర్ ప్రాంతీయ ప్రజలకు గొప్ప వరంగా మారుతుందని భక్తులు, స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు భక్తులు తాకిడి

వస్తుంటాయి. ఈ ఉత్సవాలలో ప్రతీ రోజు ప్రత్యేకమైన పూజలు, హోమాలు, జపాలు నిర్వహించబడి భక్తుల హృదయాలను ఆకర్షిస్తున్నాయి. ఏడో రోజు ఉత్సవాలు మరింత వృద్ధితో సాగాయి.

**శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు భారీగా వస్తున్నభక్తులు - ఉత్సవాల్లో ప్రత్యేకమైన రోజులు**

ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శ్రీశైల స్వామి ఆలయంలో ప్రతి ఏడాది శైవ భక్తులకు ఒక పండుగ రూపంలో జరుగుతాయి. ఉత్సవాలు చాలా రోజుల పాటు జరగడం, వాటిలో ప్రతీ రోజు ప్రత్యేకమైన పూజలు, విధులు, హోమాలు, పారాయణాలు ఉంటాయి.

**ఏడో రోజు ఉత్సవాలు: ముఖ్యమైన పూజలు**

మంగళవారం ఉదయం, సోమవారం పూజల తరువాత చండీశ్వరపూజ మొదలైంది. ఈ పూజ అత్యంత పవిత్రమైనది. చండీహోమం కూడా ఈ పూజలో భాగంగా నిర్వహించబడింది.

**మండపారాధన:**

ఇది శివ పూజల ముఖ్యమైన భాగం. ఆలయాన్ని అందంగా అలంకరించి, గాంధర్వ వేదాల ప్రకారం ప్రత్యేక ఆరాధనలు జరిపారు.

**కలశార్చన:**

ఈ పూజలో భక్తులు తమ ఇంట్లోను లేదా ఆలయాలలో కలశాన్ని ఆవహించి, దానికి పూర్ణాహుతి ఇవ్వడం ద్వారా పవిత్రతను సంపాదించుకుంటారు. శివపంచాక్షరీ మంత్రాలు: ఈ మంత్రాలతో భక్తులు శివుని ప్రార్థించారు, శివ తత్వాన్ని అనుసరించారు.

**రుద్రపారాయణలు %డ% రుద్రహోమం**

ఈ రోజున రుద్రపారాయణలు కూడా ప్రధానంగా నిర్వహించబడ్డాయి. రుద్రపారాయణం ద్వారా శివుడి మహిమను ప్రతిబింబించడంతో పాటు, భక్తులకు ఆనందాన్ని మరియు శాంతిని పొందించేందుకు వీలు కలిగింది. రుద్రహోమం కూడా నమ్మకంగా జరిపారు, ఇది విశ్వాసాలను బలపరచే ప్రత్యేక హోమం.

**భ్రమరాంబ అమ్మవారితో మల్లికార్జున స్వామి గజవాహనంపై దర్శనం**

సాయంత్రం, మల్లికార్జున స్వామి గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సమయంలో భ్రమరాంబ అమ్మవారి దర్శనం కూడా అందించారు. ఈ అనుగ్రహం భక్తులకు అమూల్యమైన అనుభవాన్ని అందించింది. ఈ విధంగా పూజలతో భక్తులు పవిత్రతను పొందారు.

**ప్రస్తుత ఉత్సవాల ప్రాముఖ్యత**

ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శ్రీశైలములో జరిగే అతి ముఖ్యమైన ఉత్సవాలలో ఒకటి. ఉత్సవాలు శైవ ధర్మాన్ని ప్యూర్‌గా నిలబెట్టే విధంగా జరుగుతాయి. భక్తులు ఈ రోజుల్లో భక్తిని పెంచుకోవడం, శివతత్వాన్ని చింతించడం, అలాగే ప్రపంచ శాంతి కోసం ప్రార్థన చేయడం కోసం శివ పూజలు చేస్తున్నారు.

**ఆలయ సందర్శన: భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

శ్రీశైలంలోని ఆలయాలు, ఉత్సవాలలో భాగంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. ప్రత్యేక ప్రవేశాలు, భక్తుల రవాణా సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం మరియు ఆలయ అధికారులు శ్రద్ధ తీసుకుంటున్నారు.

**ఆలయ నిర్వహణ: అర్చకులు, అధికారులు**

శ్రీశైల ఆలయానికి సంబంధించిన అర్చకులు మరియు ఆలయ అధికారులు ఈ ఉత్సవాలను చాలా జాగ్రత్తగా నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా ఏర్పడిన ఆలయ కమిటీలు ఈ కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా ప్రయత్నిస్తున్నాయి. శివతత్వం గురించి భక్తులకు అవగాహన ఇవ్వడం, పూజల సమయాన్ని గుర్తించడం ముఖ్యమైన అంశాలుగా ఉన్నాయి.

**భక్తుల సంతృప్తి**

ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులు ఈ కార్యక్రమాల నిర్వహణ, విశేషమైన పూజలందువల్ల ఎంతో సంతృప్తి చెందుతున్నారు. స్నానాలు, పూజలు, అభిషేకాలు, ఆరాధనలు వంటి కార్యక్రమాలు వారి ఆధ్యాత్మిక జీవితం లో శాంతిని కలిగిస్తాయి.



జనరల్ న్యూస్
తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేటప్పుడు

# ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే



**అమరావతి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు రేపు ఉదయం 8 గంటల నుండి ప్రారంభం కానున్నాయి. సాధారణ ఎన్నికలకన్నా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే విధానం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. బ్యాలెట్ పేపర్ విధానం ఉండటంతో చిన్న పొరపాటు జరిగినా ఓటు చెల్లని ప్రమాదం ఉంటుంది. గతంలో కూడా అనేక మంది ఓటర్లు తగిన అవగాహన లేకపోవడంతో వేల సంఖ్యలో ఓట్లు చెల్లకుండా పోయాయి. ముఖ్యంగా పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు సరిగా వేయాలంటే కొన్ని ముఖ్యమైన నియమాలు పాటించాలి.

**బ్యాలెట్ పేపర్‌లో ఓటు వేయడంలో ముఖ్యమైన నియమాలు**

ఈ ఎన్నికల్లో ఇవీఎంలు లేకుండా, కేవలం బ్యాలెట్ పేపర్ ద్వారానే ఓటింగ్ జరుగుతుంది. ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థికి ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలి. ముందుగా అత్యంత నచ్చిన అభ్యర్థికి "1" నెంబర్ ఇవ్వాలి. ఆపై ఇతర అభ్యర్థులకు 2, 3, 4 వంటివిగా ప్రాధాన్యత క్రమంలో నెంబర్ ఇవ్వవచ్చు. అయితే ఒకరికి కేటాయించిన సంఖ్య వేరొకరికి ఇవ్వరాదు. అలాగే రోమన్ సంఖ్యలు, అక్షరాలు వాడకూడదు. టిక్కులు (??) పెట్టడం, సున్నాలు గీయడం వంటి తప్పిదాలు చేస్తే ఆ ఓటు చెల్లదు.

**పోలింగ్ కేంద్రంలో పాటించాల్సిన నియమాలు**

ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి వెళ్లే ముందు తప్పనిసరిగా ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డును తీసుకెళ్లాలి. అంధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఒక సహాయకుడిని వెంట తీసుకెళ్లవచ్చు. పోలింగ్ కేంద్రంలో మొబైల్ ఫోన్లు, కెమెరాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు. ఓటింగ్ ప్రక్రియలో ఏ చిన్న పొరపాటైనా మీ ఓటును చెల్లనిదిగా మార్చే ప్రమాదం ఉంది. అందుకే పూర్తి జాగ్రత్తలతో, నియమాలు పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలి.



## తాడిపూడి ఘటనపై
## ఎంపీ పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి

**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
తాడిపూడి ఇసుక ర్యాంపు వద్ద బుధవారం ఉదయం స్నానానికి దిగి, గల్లంతైన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. మృతులు అనిశెట్టి పవన్ (19), టి. పవన్ (17), జి ఆకాష్ (19), పి. దుర్గాప్రసాద్ (19), పి. సాయి కృష్ణ (19 ) కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తో ఎంపీ పురందేశ్వరి ఫోన్ లో ఆరా తీశారు. రేవుల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోకి స్నానాలకు దిగకుండా చూడాలని ఆమె సూచించారు. ఈ ఘటన బాధాకరమని, మృతుల కుటుంబాలకు జరిగిన నష్టం పూడ్చలేనిదని ఎంపీ పురందేశ్వరి సంతాపం తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ ఘటన విషయాన్నీ తీసుకెళ్లి మృతుల కుటుంబాలకు సహాయం అందేలా చూస్తానని తెలిపారు.

## ప్రజల 30 ఏళ్ల కల - వంద పడకల
## ఆసుపత్రి దేశానికి
# రోల్ మోడల్ కావాలి



**మంగళగిరి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి దేశానికి రోల్ మోడల్ కావాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఆసుపత్రి భవన నమూనాపై ఉండవల్లి నివాసంలో అధికారులతో లోకేశ్ సమీక్ష నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా భవన నమునాను అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో అధికారులకు లోకేశ్ పలు సూచనలు చేశారు. దేశానికి రోల్ మోడల్?గా : మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి అన్నారు. అత్యాధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. వంద పడకల విభాగంలో దేశానికి రోల్ మోడల్ గా ఆసుపత్రి నిలవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా ఉండాలని, రోగులకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. ఆధునిక వసతులతో : డాక్టర్లు, పేషెంట్లు, విజిటర్స్ కోణంలో జోన్లు రూపొందించాలని మంత్రి లోకేశ్ అధికారులకు సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలని తేల్చిచెప్పారు. పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ సీఈ జి.సుధాకర్ రెడ్డి, ఎస్ఈ వి.చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, భార్గవ్ గ్రూప్ చీఫ్ ఆర్కిటెక్చర్ నిఖిల తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో ప్రతిష్టాత్మక సంస్థ.. శరవేగంగా నిర్మాణం



**అమరావతి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
రాజధాని అమరావతి నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. అమరావతికి కేంద్రం నుంచి సహకారం కూడా అందుతూ ఉండటంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. అమరావతిలో వివిధ మౌలిక వసతుల నిర్మాణం కోసం ఇప్పటికే టెండర్లు కూడా ఆహ్వానించారు. త్వరలోనే వీటిని ఖరారు చేసి.. మార్చి 15 నుంచి పనులు ప్రారంభించనున్నారు. మరోవైపు అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక నిర్మాణం వేగంగా రూపుదిద్దుకుంటోంది. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఫోరెన్సిక్ ల్యాబ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హెూం మంత్రి వంగలపూడి అనిత ఎక్స్వేదికగా వెల్లడించారు. హెూంమంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం.. ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్ జి.పాలరాజు.. వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరావతిలోని తుళ్లూరులో ఐదు ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ కార్యాలయం నిర్మాణ పనుల పురోగతిని హెూం మంత్రికి వివరించారు. ఆరు నెలల్లోనే ఫోరెన్సిక్ ల్యాబ్ పనులు 90 శాతం పూర్తయ్యాయని.. ప్రయోగశాల పనులూ చురుగ్గా జరుగుతున్నాయని వివరించారు. ఈ విషయాన్ని హెూం మంత్రి అనిత ఎక్స్ వేదికగా వెల్లడించారు. .

నేరస్థులను పట్టుకోవడంతో పాటుగా నేర నిరూపణలో శాస్త్రీయ ఆధారాల విశ్లేషణకు ఫోరెన్సిక్ ల్యాబ్ అనేది చాలా అవసరం. ఈ నేపథ్యంలోనే అమరావతిలో అంతర్జాతీయ స్థాయి ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం ప్రారంభించారు. 2017 డిసెంబర్‌లో తుళ్లూరులో అప్పటి టీడీపీ ప్రభుత్వం హయాంలో దీనికి శంకుస్థాపన చేశారు. రూ.400 కోట్ల అంచనాతో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడంతో అమరావతి ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం ఆగిపోయింది.

2024 ఎన్నికల్లో విజయం అనంతరం టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పనులను మళ్లీ ప్రారంభించారు. మొత్తం మూడు బ్లాక్‌లలో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతం బ్లాక్ 1 నిర్మాణం పూర్తి కావొచ్చింది. రెండో బ్లాక్‌కు సంబంధించిన పిల్లర్ల పనులు జరుగుతున్నాయి. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో డీఎన్ఏ, నార్కోటిక్స్, బయోమెట్రిక్స్, సైబర్, బాలిస్టిక్స్, ఫోరెన్సిక్ అకౌంటింగ్‌కు సంబంధించిన ఎక్స్‌లెన్స్ కేంద్రాలు, ట్రైనింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.



# పఠాన్ జైనబ్ ఖాన్‌కు లోకేష్ అభినందనలు

**మంగళగిరి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
పెయింటింగ్ లో భిన్నమైన శైలితో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన మంగళగిరికి చెందిన పఠాన్ జైనబ్ ఖాన్ ఈరోజు నన్ను కలిశారు. ఆమె 7గంటలపాటు శ్రమించి, 318 విస్తరాకులను ఒకటిగా చేసి 10ఐ12 సైజులో సర్దార్ భగత్ సింగ్ చిత్రాన్ని ఆవిష్కరించారు. నా నియోజకవర్గానికి చెందిన జైనబ్ ఖాన్ ఈ రికార్డు సాధించడం గర్వంగా భావిస్తున్నాను.





## కుటుంబ చిత్రాలతో ఉన్న చేనేత వస్త్రాన్ని
# లోకేష్‌కు బహూకరించిన అభిమాని





**మంగళగిరి ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
మంగళగిరికి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమాని జంజనం మల్లేశ్వరరావు, ఆయన కుమారుడు కార్తికేయ బుధవారం లోకేష్‌ను కలిసి చేనేత వస్త్రాలపై లోకేష్ కుటుంబ చిత్రాలతో నేసి వస్త్రాన్ని బహూకరించారు. తమ కుటుంబ సభ్యుల చిత్రాలతో వారు నేసిన చేనేత వస్త్రాన్ని బహుకరించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని లోకేష్ తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు వారు ఆసక్తి చూపడం అభినందనీయం. వారికి పూర్తి సహాయ, సహకారాలు అందించడానికి మా టీమ్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుంది.






డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

గురువారం 27 ఫిబ్రవరి 2025



# జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



**ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం, గొల్లవిల్లి గ్రామంలో అరిగెల రంగయ్య జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను బుధవారం అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమ్ముడా చైర్మన్ శ్రీ అల్లాడ స్వామి నాయుడు, రాష్ట్ర మార్క్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్నికల పరిశీలకులు కర్రోతు బంగార్రాజు, మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గా, ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగెల నానాజీ, జనసేన నాయకులు నల్లా శ్రీధర్, ఆకుల బుజ్జి, యేడిద శ్రీను, గొల్లకోటి చిన్న, చీకట్ల ఏసుబాబు,ఆకేటి పెద్ద, నల్లా చిట్టిబాబు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు...


















## ఎమ్మెల్సీ పోలింగ్‌పై ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యాన సమావేశం

**అమలాపురం, ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పోలింగ్ నిర్వహణపై ఈరోజు ప్రతిపాడులో శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో జనసేన నియోజవర్గ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, నియోజవర్గ పరిశీలకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణ బాబు మరియు స్థానిక ఎన్డీఏ శ్రేణులు సమావేశం అయ్యారు... అందులో భాగంగా బూతు వద్దకు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లు ను తరలించడం, బూత్ ఏజెంట్లు నిర్వహించ వలసిన విధులు, ఓటర్లకు ఫోన్ కాల్ చేయడం, టెలిగ్రామ్ లో పోల్ మేనేజ్మెంట్ నిర్వహణ వంటి అంశాలపై ఈ కార్యక్రమంలో చర్చించడం జరిగింది...

# శివుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

**శివుడి ఆజ్ఞతోనే ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసేభాగ్యం లభించింది**

**మహాశివరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రామచంద్రపురం, ఫిబ్రవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

శివరాత్రి పర్వదినం సందర్భంగా శివుడి ఆశీస్సులు దేశ, రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. మహా శివరాత్రి సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బుధవారం తెల్ల వారు జామునే పవిత్ర గోదావరి పుణ్య స్నానమాచరించారు. అనంతరం నగరంలోని గోదావరి గట్టున ఉన్న ఉమా మార్కండేయస్వామి ఆలయం, కోటగుమ్మం, చింతాలమ్మ ఘాట్, కోలింగాల పేట కోటిలింగేశ్వర స్వామి, సారంగధర మెట్ట, జాంపేట తదితర ప్రాంతాల్లోని శివాలయాల్లో ఆ పరమ శివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నారు. అలాగే నగరంలో పలు ప్రాంతాల్లో జరిగిన సేవా కార్యక్రమాలకు హాజరయ్యారు. శివరాత్రి మహోత్సవం సందర్భంగా పలు ప్రాంతాల్లో జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలకు ఆయన హాజరై భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి స్నానాల రేవుల్లో ముందుగా చేసిన ఏర్పాట్ల పట్ల పలువురు భక్తులు తన వద్దకు వచ్చి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది శివరాత్రికి స్నానాలరేవుల్లో సదుపాయాలు బాగా చేశారని చెబుతున్నారని పేర్కొన్నారు. ఎందుకంటే కూటమి ప్రభుత్వం భక్తుల మనోభావాలను గౌరవించి అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడానికి ప్రాధాన్యం ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. అయితే అంచనాలకు మించి పుణ్య స్నానాలకు భక్తులు పోటెత్తారని అన్నారు. ప్రయోగరాజ్ కుంభమేళాకు 40 కోట్ల మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తే సుమారు 60 కోట్లమంది వచ్చారని, రానున్న గోదావరి పుష్కరాలకు 10 కోట్లమంది యాత్రికులు వస్తారని భావిస్తున్నామని కాని 15 కోట్ల మంది వచ్చే అవకాశం ఉందన్నారు. కుంభమేళా అనుభవంతో రానున్న గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.ఇక శివరాత్రి పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. ప్రభుత్వ పరంగా భక్తులకు ఏర్పాట్లు చేసినప్పటికీ రాజమండ్రి ప్రజలు దానగుణం కలిగిన వారని భక్తులకు పులిహోర, మజ్జిగ అల్పాహారం ఇలా వివిధ రకాలుగా ప్రసాద వితరణ చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని సంతోషం వ్యక్తంచేశారు. గత పుష్కరాలకు కూడా ఇలాగే స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు యాత్రికులకు సేవలు అందించారని కొనియాడారు. ప్రభుత్వం తరుపున ఏర్పాట్లు చేసినప్పటికీ స్వచ్ఛంద సేవాసంస్థలు, ప్రజలు రాజమండ్రిలో సేవా కార్యక్రమాలు ఎప్పుడూ చేస్తూనే ఉంటారని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన వెంట ఉన్నారు.



తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com


# కుంభమేళా భళా..

**కుంభమేళా చివరి రోజు 1.32 కోట్ల భక్తుల పుణ్యస్నానాలు**

- ముగిసిన కుంభమేళా
- చివరి రోజు హెలికాప్టర్లతో భక్తులపై 20 టన్నుల పూలను జల్లిన ప్రభుత్వం
- కుంభమేళాకు 65 కోట్ల మందికి పైగా వచ్చారన్న యూపీ ప్రభుత్వం
- భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభా కంటే ప్రయాగ్‌రాజ్‌కు ఎక్కువ మంది వచ్చారని వెల్లడి







మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమం వద్ద మహాకుంభమేళా ఘనంగా ముగిసింది. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని సుమారు 1.32 కోట్ల మంది భక్తులు గంగ, యమునా, సరస్వతీ నదుల సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. వీరి భక్తి ప్రపత్తిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో హెలికాప్టర్ల ద్వారా 20 క్వింటాళ్ల పుష్పాలు భక్తులపై వెదజల్లారు. కుంభమేళా ముగింపు రోజైన మహాశివరాత్రి వేళ, ఈ అద్భుత దృశ్యం భక్తుల మనసులను ఉర్రూతలూగించింది.

**ప్రపంచంలోనే అత్యధిక భక్తులు హాజరయ్యే మేళాగా కుంభమేళా**

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఉత్తరప్రదేశ్ శాసనమండలిలో మాట్లాడిన యోగి ఆదిత్యనాథ్, ప్రపంచంలోనే అత్యధిక భక్తులు హాజరయ్యే మేళాగా కుంభమేళా నిలిచిందని చెప్పారు. మక్కా యాత్రకు ఏడాదికి 1.4 కోట్ల మంది, వాటికన్ సిటీకే 80 లక్షల మంది వెళ్లినా, కేవలం 52 రోజుల్లో అయోధ్యకు 16 కోట్ల మంది భక్తులు విచ్చేశారని ఆయన వెల్లడించారు. అలాగే, కుంభమేళాకు భారతదేశం, చైనాను మినహాయిస్తే ప్రపంచంలోని అన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ మంది హాజరయ్యారని తెలిపారు.

**మహాకుంభమేళా సందర్భంగా పుణ్యస్నానం**

భక్తుల రక్షణ కోసం 37,000 మంది పోలీసులు, 14,000 మంది హోంగార్డులు విధుల్లో పాల్గొన్నారు. భద్రతను పకడ్బందిగా నిర్వహించేందుకు 2,750 ఏఐ ఆధారిత సీసీటీవీలు, 50 వాచ్ టవర్లు, 18 జల్ పోలీస్ కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు ప్రముఖులు ఈ మహాకుంభమేళా సందర్భంగా పుణ్యస్నానం ఆచరించారు. అఖండ భక్తి పారవశ్యాన్ని ప్రదర్శించిన ఈ మహోత్సవం భక్తుల విశ్వాసాన్ని మరింతగా పెంచిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో యూపీ శాసనమండలిలో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, మక్కాకు ఏడాదికి 1.4 కోట్ల మంది, వాటికన్ సిటీకి 80 లక్షలమంది వెళుతుంటారని గుర్తు చేశారు. అయోధ్యకు గత 52 రోజులలో 16 కోట్ల మంది వచ్చారని వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అంచనా ప్రకారం మహాశివరాత్రి సందర్భంగా ఈరోజు సాయంత్రం నాలుగు గంటల వరకు 1.32 కోట్ల మంది కుంభమేళాలో పుణ్యస్నానాలాచరించినట్లు వెల్లడించింది. భారత్, చైనా మినహా ప్రపంచంలోని అన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ మంది ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించినట్లు తెలిపింది. కుంభమేళాకు వచ్చిన భక్తుల సంఖ్య 65 కోట్లు దాటినట్లు తెలిపింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు కుంభమేళాలో పుణ్యస్నానమాచరించినట్లు వెల్లడించింది. 37 వేల మంది పోలీసులు, 14 వేల మంది హోంగార్డులు కుంభమేళా కోసం విధులు నిర్వర్తించినట్లు తెలిపింది. 2,750 ఏఐ ఆధారిత సీసీటీవీలు, మూడు జల్ పోలీస్ స్టేషన్లు, 18 జల్ పోలీస్ కంట్రోల్ రూంలను, 50 వాచ్



















# తమిళంలో మాట్లాడలేకపోతున్నా..క్షమించండి

**కేంద్రమంత్రి అమిత్ షా**



**తమిళనాడు: జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు- కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళం అని పేర్కొన్నారు. అటువంటి గొప్ప భాషలో మాట్లాడలేకపోతున్నందుకు తనను క్షమించాలని ఆయన అక్కడి ప్రజలను కోరారు.**

అధికార డీఎంకే ప్రభుత్వంపై ఈ సందర్భంగా విరుచుకుపడ్డారు. 2026 ఎన్నికల్లో దేశ వ్యతిరేక పార్టీ అయిన డీఎంకే ఓటమి పాలవుతుందని.. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. 2024 భాజపాకు చారిత్రాత్మక ఏడాదిగా నిలిచిందని షా అన్నారు. అదే ఏడాది నరేంద్ర మోదీ మూడో సారి ప్రధానిగా ఎన్నికయ్యారని.. చాలా ఏళ్ల తర్వాత అంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మహారాష్ట్ర, హరియాణా, దిల్లీ ప్రజలు భాజపాపై విశ్వాసంతో తమకు అధికారం కట్టబెట్టారని అన్నారు. కుటుంబ రాజకీయాలను, అవినీతిని అంతం చేస్తూ.. 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. అయితే తాము ద్వి భాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఇదే విషయంపై తమిళనాడు సీఎం స్టాలిన్ స్పందిస్తూ...'తమిళ భాషకు, ప్రజలకు, రాష్ట్రానికి నష్టం కలిగించే చర్యలను అనుమతించేది లేదు' అని స్పష్టం చేశారు. దీనిపై తమిళనాడు నేతలకు, కేంద్రానికి మధ్య వాగ్యుద్ధం కొనసాగుతోన్న వేళ తమిళ భాషను కీర్తిస్తూ అమిత్ షా ప్రసంగించడం గమనార్హం.

# మరోసారి రష్యా పర్యటనకు ప్రధాని మోదీ..!



**రష్యా : ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి రష్యాలో పర్యటించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అక్కడ జరగనున్న 'గ్రేట్ పేట్రియాటిక్ వార్' 80వ వార్షికోత్సవ పరేడ్‌లో ఆయన పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈవిషయాన్ని అక్కడి వార్తా సంస్థ టాస్ వెల్లడించింది.**

టాస్ ప్రకారం.. మే 9న మాస్కోలోని రెడ్ స్క్వేర్ వద్ద 'గ్రేట్ పేట్రియాటిక్ వార్' 80వ వార్షికోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి మోదీ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. భారత సైనికదళం సైతం కవాతు నిర్వహించనున్నట్లు సమాచారం. అయితే, దీనిపై విదేశాంగ శాఖ ఏ ప్రకటన చేయలేదు. ఇక, ఈ పరేడ్‌కు వివిధ దేశాల అధినేతలను ఆహ్వానిస్తున్నట్లు క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు.

ఇదిలాఉండగా.. గతేడాది అక్టోబరులో మోదీ రష్యాలో పర్యటించారు. కజన్ వేదికగా జరిగిన 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఆ దేశాధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సహా పలువురు దేశాధినేతలతో మోదీ చర్చలు జరిపారు. బ్రిక్స్ సదస్సులో ప్రసంగించిన మోదీ.. దౌత్యం, చర్చలకు భారత్ మద్దతిస్తుందని, యుద్ధానికి కాదని పునరుద్ఘాటించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలో కల్లోల పరిస్థితులు, ఆర్థిక అస్థిరత, వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటి పలు సమస్యలపై ఆందోళన వ్యక్తంచేశారు. మరోవైపు.. రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం మొదలై మూడేళ్లు పూర్తయ్యింది. ఈనేపథ్యంలో ఇరుదేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు అమెరికాతో సహా పలు దేశాలు కృషి చేస్తున్నాయి. ఈక్రమంలో మోదీ మాస్కోలో పర్యటనకు వెళ్లడం గమనార్హం.

## మోదీ-జిన్‌పింగ్ కజాన్ భేటీ తర్వాతే

# ఇరు దేశాల సంబంధాలు మెరుగు

**చైనా దౌత్యవేత్త**



**కజాన్ : కజాన్‌లో గతేడాది భారత ప్రధాని మోదీ - చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య భేటీ జరిగిన తర్వాతే ఇరు దేశాల సంబంధాలు కొంత మెరుగయ్యాయి. ఈ విషయాన్ని చైనా దౌత్యవేత్త షు ఫిహాంగ్ ధ్రువీకరించారు. వాస్తవానికి ఇరు దేశాధినేతల భేటీ తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బీజింగ్‌లో పర్యటనతో ఇరు దేశాలు పలు అంశాలపై ఓ అవగాహనకు వచ్చేందుకు ఉపయోగపడిందన్నారు.**

తాజాగా విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, చైనా మంత్రి వాంగ్‌యి మధ్య భేటీ అనంతరం ఫిహాంగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. జీ20 సహా ఇతర కీలక వేదికలపై ఇరు దేశాలు పరస్పరం సహకరించుకోవాలని పేర్కొన్నారు. "అధ్యక్షుడు జిన్‌పింగ్, ప్రధాని మోదీ కజాన్‌లో భేటీ తర్వాత నుంచి నాటి నుంచి ఇరు పక్షాలు చర్చల్లో అంగీకారానికి వచ్చిన అంశాలను బలంగా అమలు చేస్తున్నాయి. వివిధ స్థాయిల్లో సంప్రదింపులు జరుగుతున్నాయి. చాలా అంశాల్లో సమష్టిగా అవగాహనకు వచ్చాం" అని 3వ ఇండో-చైనా యూత్ డైలాగ్ వద్ద ఫిహాంగ్ ఓ ఆంగ్ల వార్తా పత్రిక వద్ద వ్యాఖ్యానించారు.

మోదీ, జిన్‌పింగ్ 2024 బ్రిక్స్ సదస్సు సందర్భంగా కొద్దిసేపు భేటీ అయ్యారు. ఇరు దేశాలు తూర్పు లద్దాఖ్‌లో ఉద్రిక్తతలు చల్లార్చుకొని బలగాలను వెనక్కి రప్పించాలని నిర్ణయించారు. తాజాగా జైశంకర్, వాంగ్‌యీ భేటీలో కూడా పరస్పర విశ్వాసం పెంపొందించుకొనే చర్యలు చేపట్టాలని, సంయుక్తంగా సరిహద్దుల్లో శాంతిని కాపాడాలని నిర్ణయించారు. మరోవైపు, ఈ ఏడాది చివర్లో చైనా షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) చైనా ఆతిథ్యం ఇవ్వనుంది. దీనిలో ప్రధాని మోదీ పాల్గొంటారని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యూరేషియన్ బ్లాక్‌లో భారత్ పాత్రను ఫిహాంగ్ ప్రశంసించారు. న్యూదిల్లీతో కలిసి పనిచేయడానికి బీజింగ్ సిద్ధంగా ఉందన్నారు.

## ఆ నేతలపై జీవితకాల నిషేధం

# విధించాలని పిటిషన్..



**దిల్లీ: వివిధ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నేతలపై జీవితకాల నిషేధం విధించాలన్న అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. ఇటువంటి అంశాల్లో నిర్ణయాధికారం పూర్తిగా పార్లమెంటు పరిధిలో ఉంటుందని స్పష్టం చేసింది. జీవితకాల నిషేధానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌పై తన స్పందన తెలియజేస్తూ సుప్రీం కోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది.**

"జీవితకాల నిషేధం విధించడం సరైనదా? లేదా? అన్న ప్రశ్న కూడా పార్లమెంటు పరిధిలోకే వస్తుంది" అని కేంద్రం అఫిడవిట్‌లో పేర్కొంది. పిటిషనర్ లేవనెత్తిన అంశాలు కూడా విస్తృత శ్రేణి కలిగి ఉన్నాయని, అవన్నీ పార్లమెంటు శాసన విధానాల పరిధిలోకే వస్తాయని తెలిపింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 8(1) ప్రకారం.. చట్టసభ సభ్యులు దోషులుగా తేలినప్పటి నుంచి ఆరేళ్లపాటు వారిపై నిషేధం ఉంటుంది.

దేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలపై నమోదైన క్రిమినల్ కేసులను త్వరగా పరిష్కరించడం పక్కనపెడితే.. దోషులుగా తేలిన నేతలపై జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని ఫిబ్రవరి 10న విచారించిన సుప్రీం కోర్టు.. సెక్షన్ 8, సెక్షన్ 9 రాజ్యాంగ చెల్లుబాటుపై స్పందన తెలియజేయాలని కేంద్రంతోపాటు ఎన్నికల సంఘాన్ని కోరింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో తాజాగా అఫిడవిట్ దాఖలు చేసింది.

# కేజ్రీవాల్ పార్లమెంట్ ఎంట్రీ..?



**దిల్లీ: దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇక పార్లమెంట్‌లో అడుగుపెట్టనున్నారా? పార్టీలో తాజా పరిణామాలతో ఈ ప్రచారం జోరందుకుంది. ఆయనను త్వరలోనే రాజ్యసభకు పంపించేందుకు ఆప్ ముమ్మర సన్నాహాలు చేస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అయితే, వీటిని పార్టీ తోసిపుచ్చింది.**

ప్రస్తుతం రాజ్యసభలో ఉన్న ఆప్ ఎంపీ సంజీవ్ అరోధాను పార్టీ పంజాబ్ ఉప ఎన్నికల బరిలో నిలబెట్టింది. త్వరలో జరగబోయే లూథియానా వెస్ట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిగా సంజీవ్ పేరును ఖరారు చేస్తూ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో కేజ్రీవాల్ పార్లమెంట్ ఎంట్రీపై వార్తలు గుప్పుమన్నాయి. సంజీవ్ అరోధా 2022లో పంజాబ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2028లో ముగియనుంది. కాగా.. లూథియానా వెస్ట్ నుంచి ఎన్నికైన ఆప్ ఎమ్మెల్యే గుర్‌ప్రీత్ గోగి గత నెల మరణించడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో పార్టీ సంజీవ్‌ను బరిలోకి దించింది. ఉప ఎన్నికల్లో ఆయన గెలుపొందే అవకాశాలు ఎక్కువే ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆయన ఎమ్మెల్యేగా గెలిచి, ఆ పదవిలో కొనసాగాలనుకుంటే.. రాజ్యసభ సభ్యత్వాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పెద్దల సభలో ఖాళీ అయ్యే ఆ స్థానానికి కేజ్రీవాల్‌ను పంపించాలని ఆప్ భావిస్తున్నట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ ప్రచారాన్ని ఆమ్‌ఆద్మీ పార్టీ ఖండించింది. అవన్నీ వదంతులేనని ఆప్ పంజాబ్ విభాగ అధికార ప్రతినిధి జగ్తర్‌సింగ్ వెల్లడించారు. కేజ్రీవాల్‌ను రాజ్యసభకు పంపించే అంశంపై ఏ చర్చ జరగలేదని స్పష్టంచేశారు. ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా ఈ ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఇక, ఇటీవల జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన పార్టీ అధినేత కేజ్రీవాల్ కూడా ఓడిపోయారు. ఆయన పోటీ చేసిన న్యూదిల్లీ శాసనసభ నియోజకవర్గం నుంచి భాజపా నేత పర్వేశ్‌వర్మ విజయం సాధించారు. ప్రస్తుతం దిల్లీ అసెంబ్లీలో మాజీ సీఎం ఆతిశీ ప్రతిపక్ష నేతగా ఉన్నారు.

## సూడాన్‌లో కూలిన

# సైనిక విమానం.. 46 మంది మృతి





**సూడాన్ : సూడాన్‌లో మంగళవారం ఘోర విమాన ప్రమాదం చోటుచేకుంది. వాడి సయిద్నా వైమానిక స్థావరం నుంచి ఓ సైనిక విమానం టేకాఫ్ అయిన కాసేపటికే నివాసాల మధ్య కుప్పకూలింది. ఈ ఘటనలో 46మంది సైనిక సిబ్బందితో పాటు పలువురు పౌరులు సైతం ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పది మందికి పైగా గాయపడినట్లు అధికారులు బుధవారం వెల్లడించారు.**

మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదని.. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఘటనా స్థలంలో ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సూడాన్‌పై పట్టు కోసం సైన్యం, పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ మధ్య కొనసాగుతున్న అంతర్యుద్ధం ఇటీవల తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో న్యాలా ప్రాంతంలో ఇటీవల ఓ సైనిక విమానాన్ని కూల్చివేసినట్లు డార్ఫర్ పశ్చిమ ప్రాంతాన్ని నియంత్రిస్తున్న ఆర్ఎస్ఎఫ్ ప్రకటించింది. అయితే ప్రస్తుత ప్రమాదానికి ఈ ఘర్షణలకు సంబంధం ఉందా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.



తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com



# పీకల్లోతు కష్టాల్లో పాక్ క్రికెట్..

## టీమ్ఇండియా మోడల్‌ను అనుసరిస్తేనే బెటర్!

**ఇప్పుడందరి నోళ్లల్లో ఒకటే చర్చ.. పాకిస్థాన్ ఎందుకు ఇలా తయారైంది. డిఫెండింగ్ ఛాంపియన్‌లా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగిన ఆ జట్టు ఆడిన రెండింట్లోనూ ఓటమి పాలైంది. ఆతిథ్యహోదాలో కనీసం సెమీస్ వరకైనా వస్తే ఆ జట్టు అభిమానులు సంతోషపడేవారేమో. పాక్ పతనానికి మూడేళ్ల కిందటే ప్రమాద ఘంటికలు మోగినా.. ఆ జట్టు మేనేజ్‌మెంట్ పట్టించుకోలేదనే విమర్శలూ వినిపిస్తున్నాయి. ఈ కష్టాల నుంచి గట్టెక్కాలంటే భారత్‌లో అనుసరిస్తోన్న విధానాలను అవలంబించాలనేది క్రికెట్ విశ్లేషకుల సూచన.**




పేపర్ పులి అంటారు కదా.. అలానే ఉంది పాకిస్థాన్ పరిస్థితి. రిజ్వాన్ – బాబర్ అజామ్ జోడీ.. యువ క్రికెటర్లు సల్మాన్ అఘా, ఖుష్దిల్ షాతోపాటు పేస్ త్రయం షహీన్ షా అఫ్రిది, నసీమ్ షా, హారిస్ రవూఫ్ ఆ జట్టులో కీలక క్రికెటర్లు. కానీ, మైదానంలోకి దిగాక పాక్ తేలిపోయింది. బాబర్ అజామ్ తొలి మ్యాచ్‌లోనే హాఫ్ సెంచరీ సాధించినా ఆ ఇన్నింగ్స్‌లో మెరుపు లేదు. నెమ్మదిగా ఆడి విమర్శలు ఎదుర్కొన్నాడు. ఇక భారత్‌పై ఆ బాధ్యతను రిజ్వాన్ తీసుకున్నట్లున్నాడు. 77 బంతులు ఎదుర్కొన్న రిజ్వాన్ కేవలం 46 పరుగులే చేశాడు. మరోవైపు కుర్రాడు సౌద్ షకీల్ మాత్రం దూకుడు పెంచేందుకు ప్రయత్నించాడు. ఆ తెగువ కూడా రిజ్వాన్ చూపించలేకపోయాడు. సరైన ఓపెనర్ లేకుండానే బరిలోకి దిగడమూ పాక్‌కు కష్టాలు తెచ్చిపెట్టింది. అలాగే స్క్వాడ్ ఎంపిక నుంచే పాక్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలు విమర్శలకు దారితీశాయి. అందులో సెలక్షన్ కమిటీ నుంచి ప్రధాన కోచ్ వరకూ మార్పులు చేసుకుంటూ పోవడం లాంటి పొరపాట్లను ఎన్నో చేసింది.

### మూడేళ్లలోనే.. అంతా?

26 మంది సెలక్టర్లు.. నలుగురు కెప్టెన్లు.. 8 మంది కోచ్‌లు.. ఇదీ పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు సేవలందించిన సిబ్బంది. ఇదేదో పాక్ క్రికెట్ మొదలైనప్పటి నుంచి అనుకొనేరు. ఇది కేవలం మూడేళ్ల కాలంలోనే పాక్ క్రికెట్‌లో చోటుచేసుకున్న పరిణామాలు. టెస్టు ఫార్మాట్‌లో దాదాపు 1000 రోజుల వరకు స్వదేశంలో ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. గత పొట్టి కప్ తర్వాత కోచ్‌గా వ్యవహరించిన గ్యారీ కిరిస్టెన్ పాక్ మేనేజ్‌మెంట్, జట్టు సారథ్యంపై తీవ్ర ఆరోపణలు చేస్తూ బయటకు వెళ్లడం గమనార్హం. సెలక్షన్ కమిటీలో పక్షపాత ధోరణితో నిర్ణయాలు తీసుకోవడం.. జట్టులోకి అనుకూలంగా ఉండేవారినే ఎంపిక చేయడం కూడా పాక్ జట్టు పతనానికి కారణం. గత వన్డే ప్రపంచకప్ (2023) తర్వాత పాక్‌కు ముగ్గురు ప్రధాన కోచ్‌లుగా వచ్చారు. 2021 నుంచి 2024 వరకు వివిధ ఫార్మాట్లకు సక్లెయిన్ ముస్తాక్, అబ్దుల్ రహ్మాన్, గ్రాంట్ బ్రాడ్‌బర్న్, మహమ్మద్ హఫీజ్, అజర్ మహమ్మద్, జాసన్ గిలెస్పీ, గ్యారీ కిరెస్టన్ వంటి వారు కోచింగ్ బాధ్యతలు నిర్వహించారు. మరోవైపు దేశవాళీ క్రికెట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసి.. అక్కడినుంచి వచ్చినవారికి ఎలాంటి అవకాశాలు లేవనే భావన కలిగించడం గమనార్హం.

### ఫిట్‌నెస్ ఎక్కడ?

క్రికెట్‌లో ఫిట్‌నెస్ పాత్ర చాలా కీలకం. ఆ విషయంలో మిగతా జట్లతో పోలిస్తే పాక్ ఆమడదూరంలో ఉంటుందనేది కాదనలేని సత్యం. ఫిట్‌నెస్, స్పెషలైజేషన్, డేటా ఆధారిత వ్యూహరచన వంటి వాటిల్లో ఆస్ట్రేలియా, భారత్‌కు కనుచూపు మేరలో కూడా దాయాది లేదు. ఆధునిక క్రికెట్‌లో స్పోర్ట్స్ సైన్స్, అనలిటిక్స్ వంటివి మైదానంలో, బయట తీసుకునే నిర్ణయాల్లో కీలకపాత్ర పోషిస్తాయి. తమ క్రికెటర్లు సిక్స్‌లు కొట్టడం లేదంటూ గత పీసీబీ ఛైర్మన్ భావించి మరీ ఏకంగా మిలిటరీ క్యాంప్‌లో శిక్షణ ఇప్పించాడు. తీరా గత టీ20 ప్రపంచకప్‌లో ఆ జట్టు పరిస్థితి ఏంటో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

### బయటపడాలంటే ఏం చేయాలి?

పాకిస్థాన్ జట్టు బరిలోకి దిగితే ప్రత్యర్థి టీమ్‌లకు కఠిన సవాల్ తప్పదని అభిమానులు భావించేవారు. కానీ, స్వదేశంలో జరిగిన న్యూజిలాండ్ మ్యాచ్‌లో కనీసం విజయం సాధించాలనే కసి పాక్ జట్టు ఆటగాళ్లలో కనిపించకపోవడం క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇక దుబాయ్ వేదికగా భారత్‌తో పోరులోనూ అదే తీరు. ఇకనైనా జట్టు ఎంపికలో కీలక విషయాలను పరిగణనలోకి తీసుకోవాలనేది క్రీడా పండితుల సూచన. అందుకోసం టీమ్ఇండియా మోడల్‌ను అనుసరించాలనేది వారి అభిప్రాయం. కేవలం దేశవాళీ, అంతర్జాతీయ క్రికెట్‌లో సగటును అంచనా వేసి ప్లేయర్లను ఎంపిక చేయకుండా.. మోడర్న్ సెలక్షన్ పారామీటర్లను పరిగణనలోకి తీసుకోవాలి. అందుకోసం భారత్ వంటి టాప్ టీమ్ నుంచి నేర్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. సీనియర్ల స్థానాలను భర్తీ చేసే క్రమంలో కొత్త వారికి అవకాశాలూ ఇస్తూ పోవడం ఒకెత్తు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా టీ20లకు వీడ్కోలు పలికారు. వారి స్థానాలను అభిషేక్ శర్మ, సంజుశాంసన్, వాషింగ్టన్ సుందర్‌తో భర్తీ చేసింది. ఇక వన్డేలకు రోహిత్‌కు డిప్యూటీ సారథిగా శుభ్‌మన్ గిల్‌ను ఛాంపియన్స్ ట్రోఫీకి పంపింది. అదేవిధంగా ఫామ్‌లో లేని క్రికెటర్లను దేశవాళీలో ఆడించడమూ చేసింది. భారత్‌లో సుస్థిరమైన వ్యవస్థ ఉండటంతో ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా తట్టుకోగలిగిందనడంలో అతిశయోక్తి లేదు. కెప్టెన్, ప్రధాన కోచ్, చీఫ్ సెలక్టర్ విషయంలో నమ్మకం ఉంచాలి. అప్పుడే జట్టు ఆడే విధానంలోనూ మార్పు వస్తుందనేది క్రీడా పండితుల విశ్లేషణ. పాకిస్థాన్ ఈ విషయాలను ఎంత త్వరగా అమలుచేయగలిగితే పరిష్కారం కూడా అంతే ఫాస్ట్‌గా దొరుకుతుంది.

# ప్రత్యర్థిపై నిర్దయగా ఆడే భారత్‌దే ఛాంపియన్స్ ట్రోఫీ: మాజీ క్రికెటర్

**ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచిన భారత్ సెమీస్‌కు దూసుకెళ్లింది. చివరి మ్యాచ్‌లో మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడనుంది. కివీస్ కూడా సెమీఫైనల్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆఖరి మ్యాచుల్లో ఎవరు గెలిస్తే వారిదే గ్రూప్ స్టేజ్‌లో అగ్రస్థానం. ప్రత్యర్థిపై దూకుడు ప్రదర్శిస్తోన్న టీమ్ఇండియాదే ఛాంపియన్స్ ట్రోఫీ అని భారత మాజీ క్రికెటర్ లాల్‌చంద్ రాజ్‌పుత్ వ్యాఖ్యానించాడు. ప్రత్యర్థి జట్టుపై దూకుడుతో ఆధిపత్యం ప్రదర్శిస్తోన్న భారత్‌ను చూస్తుంటే ముచ్చటేస్తోందని తెలిపాడు.**




"భారత్‌ను చూస్తుంటే జాలిలేకుండా ఆడుతోన్న జట్టులా కనిపిస్తోంది. ప్రతి మ్యాచ్‌లోనూ ఆధిపత్యం ప్రదర్శించి ముందుకు దూసుకుపోతోంది. ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వడం లేదు. అదే దూకుడుతో ముందుకు సాగాలి. ఇప్పుడీ ఆటతీరుతో తప్పకుండా కప్‌ను కొడతారని భావిస్తున్నా. పాక్‌పై సెంచరీతో విరాట్ కోహ్లి మళ్లీ ఫామ్‌లోకి వచ్చేశాడు. ఇప్పుడు కెప్టెన్ రోహిత్ శర్మ వంతు. అతడు కూడా ఈ ట్రోఫీలో సెంచరీ చేస్తే భారత్‌కు తిరుగుండదు. భారీ టోర్నీల్లో మెరుగైన ఆటతీరు ప్రదర్శించడం అభినందనీయం. అలాగని గ్రూప్ స్టేజ్ చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను తక్కువగా తీసుకోకూడదు. ఇక్కడ ప్రతి మ్యాచూ కీలకమే. ప్రతిసారి అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికే ప్రాధాన్యం ఇవ్వాలి. ఏ క్షణంలోనూ రిలాక్స్ అయిపోకూడదు. గత రెండు మ్యాచుల్లో చాలా సులువుగా భారత్ గెలిచింది. చివరి పోరులోనూ అదే జోష్ ప్రదర్శించాలి" అని రాజ్‌పుత్ పేర్కొన్నాడు.

# ఎవరెంత ట్రై చేసిన ఫైనల్‌కి వెళ్ళేది వారే! ఆస్ట్రేలియన్ ఉరుముల దొర బోల్డ్ ప్రిడిక్షన్

**ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఫైనల్ పోరుకు భారత్, ఆస్ట్రేలియా జట్లు ముందున్నాయని మాజీ ఆల్‌రౌండర్ డేనియల్ క్రిస్టియన్ అభిప్రాయపడ్డాడు. ఆసీస్ జట్టు ఐసీసీ టోర్నమెంట్లలో అద్భుత ప్రదర్శన చేస్తుందని, యువ బ్యాటర్లు, బౌలింగ్ విభాగం మెరుగుపడుతున్నాయని తెలిపాడు. భారత జట్టు కూడా బలమైన జాగ్రత్తలతో ఆడుతుండటంతో, ఫైనల్ పోరు ఆసక్తికరంగా మారనుందని అన్నాడు. అయితే, సెమీ ఫైనల్ దశ తర్వాతే ఖచ్చితమైన ఫలితం తెలుస్తుందని సూచించాడు.**




ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో జట్లు అద్భుత ప్రదర్శన కనబరిచుతున్నాయి. ఇప్పటికే గ్రూప్–ఏ నుంచి రెండు జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఇదిలా ఉండగా, ఫైనల్‌లో తలపడే జట్ల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ఆస్ట్రేలియా మాజీ ఆల్‌రౌండర్ డేనియల్ క్రిస్టియన్.

డేనియల్ క్రిస్టియన్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు అద్భుత ప్రదర్శన కనబరుస్తోందని అన్నాడు. ఇటీవల శ్రీలంక, పాకిస్థాన్‌తో జరిగిన సిరీస్‌ల్లో అంతగా రాణించకపోయినా, ఐసీసీ టోర్నమెంట్లలో మాత్రం ఆసీస్ ఆటగాళ్లు తమ ఉత్తమ ప్రతిభను చూపుతారని అన్నారు. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో జోస్ ఇంగ్లిష్, అలెక్స్ కేరీ, గ్లెన్ మ్యాక్స్‌వెల్ అద్భుతంగా ఆడారని, బౌలింగ్ విభాగంలో కూడా మంచి ప్రదర్శన కనబర్చారని తెలిపారు.

హేజిల్‌వుడ్, కమ్మిన్స్, స్టార్క్ లాంటి కీలక బౌలర్లు లేకున్నా, ఆసీస్ బౌలర్లు 350 పరుగులు ఇచ్చారని.. ఈ విధంగా బౌలింగ్ కొనసాగితే ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని క్రిస్టియన్ అభిప్రాయపడ్డాడు. అయితే బ్యాటింగ్ విభాగంలో యువ ఆటగాళ్లు అద్భుతమైన షాట్లు ఆడుతున్నారని, మిడిలార్డర్ మెరుగుపడుతున్నందున జట్టు మరింత బలంగా మారుతోందని అన్నాడు.

ఈ నేపథ్యంలో ఫైనల్ పోరులో భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్యే పోటీ నెలకొనవచ్చని క్రిస్టియన్ అభిప్రాయపడ్డాడు. ఆసీస్ జట్టు నెమ్మదిగా తన రిథమ్‌ను అందుకుంటోందని, ఒత్తిడిని జయిస్తూ ముందుకు సాగుతున్నదని చెప్పాడు. అయితే లీగ్ దశలో దక్షిణాఫ్రికాతో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీనివల్ల ఇరు జట్లకు చెరో పాయింట్ లభించగా, ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగే చివరి లీగ్ మ్యాచ్ కీలకంగా మారిందని పేర్కొన్నారు.

ఆఫ్ఘనిస్తాన్‌ను చిన్న జట్టుగా తీసుకోవడం పొరపాటేనని క్రిస్టియన్ హెచ్చరించాడు. గతంలో ఎన్నో జట్లను షాక్‌కు గురి చేసిన ఆఫ్ఘన్ జట్టు, తమ ఆటతో ప్రపంచ క్రికెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుందని చెప్పాడు. కాబట్టి ఆసీస్ జట్టు ఆఫ్ఘనిస్తాన్‌ను తేలికగా తీసుకోకుండా పూర్తిగా గట్టిగా ఆడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు.

ఇదే సమయంలో భారత జట్టును కూడా ఫైనల్‌కు ప్రధానంగా లెక్కలోకి తీసుకోవాలని క్రిస్టియన్ చెప్పాడు. కోహ్లి, రోహిత్, శుభ్‌మన్ గిల్ వంటి బ్యాటర్లు అద్భుత ఫామ్‌లో ఉండగా, షమీ, హార్దిక్, కుల్దీప్ యాదవ్ లాంటి బౌలర్లు ప్రత్యర్థులకు సవాలు విసురుతున్నారు. సెమీ ఫైనల్ దశ పూర్తైన తర్వాత మాత్రమే ఫైనల్‌కు అర్హత సాధించే జట్లు ఖరారవుతాయని, అయితే ప్రస్తుత ప్రదర్శనను బట్టి చూస్తే భారత్–ఆస్ట్రేలియా ఫైనల్ పోరుకు రంగం సిద్ధమవుతోందని అభిప్రాయపడ్డాడు.

# మ్యాచ్ మధ్యలో తీవ్రవాది ఫొటోతో నేరుగా రచిన్ వద్దకు..!

## హ్యూమన్ బాంబ్ అనుకొని భయపడి..

న్యూజిలాండ్, బంగ్లాదేశ్ మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లో ఒక వ్యక్తి తీవ్రవాది ఫోటోతో క్రికెటర్ రచిన్ రవీంద్రను భయపెట్టాడు. అతని భయంతో రచీన్ వెనక్కి జరిగాడు. ఈ ఘటన పాకిస్థాన్‌లోని భద్రతా సమస్యల నేపథ్యంలో కలకలం రేపింది. సిబ్బంది వ్యక్తిని తొలగించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటన పాకిస్థాన్‌లోని భద్రతా అంశాలపై తీవ్ర చర్చను రేకెత్తించింది.



ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా సోమవారం(ఫిబ్రవరి 24) న్యూజిలాండ్, బంగ్లాదేశ్ మధ్య మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ పాకిస్థాన్‌కు ఎంతో కీలకం. ఎందుకంటే.. న్యూజిలాండ్‌పై బంగ్లాదేశ్ గెలిస్తేనే వాళ్లకు సెమీస్ అవకాశం సజీవంగా ఉంటుంది. కానీ, అలా జరగలేదు. న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌పై అలవోకగా విజయం సాధించి సెమీస్‌కు చేరుకుంది. పాక్, బంగ్లా ఇంటికి వెళ్లాయి. అయితే.. పాకిస్థాన్‌కు ఇంత కీలకమైన ఈ మ్యాచ్‌లో ఆ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. అదేంటంటే.. న్యూజిలాండ్ బ్యాటింగ్ చేస్తున్న క్రమంలో ఓ వ్యక్తి సడెన్‌గా గ్రౌండ్‌లోకి దూసుకొచ్చాడు. క్రికెటర్ల అభిమానులు వాళ్లని కలిసేందుకు అలా వస్తుండటం కమానే కదా అని అనుకోవచ్చు. కానీ, ఆ వచ్చిన వ్యక్తి చేతిలో ఓ తీవ్రవాది నాయకుడి ఫొటో పట్టుకొచ్చాడు. పైగా రావడం రావడంతోనే భారత సంతతికి చెందిన న్యూజిలాండ్ యంగ్ బ్యాటర్ రచిన్ రవీంద్ర వైపు దూసుకొచ్చాడు. ఇతనేమైనా సూసైడ్ బాంబరా అనుకొని రచిన్ అప్పటికీ భయపడి దూరంగా జరిగాడు. అయినా కూడా ఆ వ్యక్తి వేగంగా వచ్చి రచిన్‌ను వాటేసుకున్నాడు. ఈ ఘటనతో అంతా ఉలిక్కిపడ్డారు. ఎందుకంటే.. పాకిస్థాన్‌లో భద్రతా సమస్యలు ఉన్నాయనే కారణంగాతోనే చాలా కాలం ఆ దేశానికి ఏ టీమ్ కూడా వెళ్లి క్రికెట్ ఆడలేదు. టీమిండియా అయితే ఇప్పటికీ పాకిస్థాన్ వెళ్లడం లేదు.

గతంలో పాక్‌లో శ్రీలంక క్రికెటర్లపై ఉగ్రదాడి జరిగిన ఘటనల గురించి తెలిస్తే. గత రెండేళ్లుగా మాత్రమే పాక్‌కు వేరే దేశాల జట్లు వచ్చి క్రికెట్ ఆడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీ లాంటి ప్రతిష్టాత్మక టోర్నీలో ఆతిథ్య పాకిస్థాన్ జట్టు గ్రూప్ స్టేజ్‌లోనే వరుసగా రెండు మ్యాచ్‌లు ఆడి నిష్క్రమించడంతో ఆగ్రహించిన తీవ్రవాదుల మళ్లీ ఏమైనా దాడులకు పాల్పడతారనే భయం పాకిస్థాన్ భద్రతా బలగాలకు కూడా ఉంది. ఈ క్రమంలోనే ఇలా ఓ వ్యక్తి తీవ్రవాది ఫొటోతో గ్రౌండ్‌లోకి రావడం కలకలం రేపింది. అయితే అతన్ని అక్కడున్న సిబ్బంది బయటికి తీసుకెళ్లారు. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# జింబాబ్వేతో సమంగా పాక్.. ఇదంతా ఇమ్రాన్ ఖాన్ వల్లే: పీసీబీ మాజీ ఛైర్మన్ విమర్శలు

**డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్‌కు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఘోర పరాభవం ఎదురైన సంగతి తెలిసిందే. వరుసగా రెండు మ్యాచుల్లో ఓడి సెమీస్‌కు దూరమైన ఆ జట్టుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మాజీ క్రికెటర్లు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ ఛైర్మన్ నజామ్ సేథి స్పందించాడు. పాక్‌కు వన్డే వరల్డ్‌కప్ అందించిన మాజీ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్‌పై విమర్శలు గుప్పించాడు. ఇమ్రాన్ వల్లే పాకిస్థాన్ క్రికెట్ పతనమైందని వ్యాఖ్యానించాడు.**

"పాక్ జట్టు ప్రదర్శనపై దేశంలోని క్రికెట్ అభిమానుల ఆగ్రహం సరైందే. పాక్ క్రికెట్ పతనమైందని క్రీడా వర్గాలు చెబుతున్నాయి. ఒకప్పుడు ప్రపంచంలోనే నంబర్ వన్ జట్టు. 1990, 1996లో వన్డేల్లోనే అగ్రస్థానం. 2016లో టెస్టుల్లో టాప్ ర్యాంక్, 2018లో టీ20లు తొలి స్థానం సాధించిన జట్టు. 1992లో వరల్డ్ కప్, 2017లో ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన టీమ్ ఇప్పుడు జింబాబ్వేతో ఎలా సమానం అవుతుంది? పాక్ క్రికెట్ పతనం 2019 నుంచే మొదలైంది. ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆధ్వర్యంలో కొత్త మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలే దీనికి కారణం. దేశవాళీ క్రికెట్‌ను సమూలంగా మార్చేశారు. దశాబ్దాలుగా అత్యుత్తమ క్రికెటర్లను అందిస్తోన్న డొమెస్టిక్‌ను నిర్లక్ష్యం చేశారు. పాక్‌కు సరికాని ఆసీస్ హైబ్రిడ్ మోడల్‌ను ప్రవేశపెట్టారు. రాజకీయాలు ఎక్కువై పోయాయి. దీంతో పీసీబీ విధానాలు దారితప్పాయి. విదేశీ కోచ్‌లను ఎంపిక చేయడం, ఇష్టమైన వారిని సెలక్టర్లుగా నామినేట్ చేయడం, మేనేజ్‌మెంట్‌లోకి పాతవారిని తీసుకోవడం.. ఇలా ఎన్నో జరిగాయి. జట్టులోని సహచరులతో కెప్టెన్‌కు పడకపోవడం, గ్రూప్‌లు తయారుకావడం.. వీటన్నింటిని మేనేజ్‌మెంట్ పట్టించుకోకపోవడంతో ఇప్పుడీ దారుణమైన ఫలితాలను చూడాల్సివస్తోంది" అని సేథి వెల్లడించాడు. ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ అవినీతి ఆరోపణలతో జైలులో ఉన్నారు. పాక్ పరాభవంపై ఇమ్రాన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్లు అక్కడి మీడియా వెల్లడించింది. "కీలక నిర్ణయాలు తీసుకొనే స్థానంలో ఇష్టులైన వారు ఉంటే పాక్ క్రికెట్ పతనం దిశగానే సాగుతుంది" అని ఇమ్రాన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం.

### బాబర్‌పై షెహజాద్ ఆగ్రహం

"ఇలాంటి పరిస్థితుల్లో బాబర్ అజామ్‌ను చూడటం బాధగా ఉంది. అతడు కెరీర్‌ను ప్రారంభించినప్పుడు పాకిస్థాన్ తరఫున చాలా రికార్డులు సాధిస్తాడని భావించాం. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. గతంలో అతడు సారథిగా ఉన్నప్పుడు జట్టును స్నేహితులతో నింపేశాడు. మెరిట్ ఆధారంగా సెలక్ట్ చేయలేదు. దేశవాళీలో రాణించిన వారినీ పక్కన పెట్టేయడంతో ఎవరూ అటువైపు చూడలేదు. ఇక పాక్ క్రికెట్‌లో రాజకీయ జోక్యం సాధారణంగా మారిపోయింది. అటువంటప్పుడు మంచి ఫలితాలను ఆశించలేం" అని పాకిస్థాన్ మాజీ కెప్టెన్ అహ్మద్ షెహజాద్ వ్యాఖ్యానించాడు.

# కుదురుకోలేకపోతున్న కుర్ర హీరోయిన్లు!





**హిట్ సినిమాలతో ఎంట్రీ ఇచ్చిన బ్యూటీలు**
**ఫ్లాపులకు బాధ్యులవుతున్న భామలు**
**చాలా ఫాస్టుగా మసకబారుతున్న అవకాశాలు**
**అభిమానులలో మాత్రం తగ్గని క్రేజ్**

హీరోయిన్స్ అందంగా ఉంటారు... అయితే అందంగా ఉన్నవాళ్లంతా హీరోయిన్స్ కాలేరు. అందుకు అభినయం తెలియాలి... అదృష్టం ఉండాలి... లౌక్యం కూడా ఉండాలి. ఎంత అందంగా ఉన్నప్పటికీ ఇవి లేకపోతే ఇక్కడ నెగ్గుకు రావడం కష్టమే. కథానాయికల వరకూ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి... చేజారిపోయేవే ఎక్కువగా ఉంటాయి. అందువలన అవకాశాలను దక్కించుకోవడమే వారి ముందున్న పెద్ద పజిల్.ఒకప్పటిలా హీరోయిన్స్ ఇప్పుడు ఎక్కువ సినిమాలు చేయలేకపోతున్నారు. అందుకు కారణాలను అన్వేషిస్తూ వెళితే, ఫ్లాప్ లు పడటం అనేది ఒక కారణంగా మాత్రమే కనిపిస్తుంది. నిజానికి ఒకటి రెండు సినిమాలు ఫ్లాప్ అయితే ఆ హీరోయిన్స్ గ్లామర్ ఏమీ తగ్గినట్టు కాదు... వాళ్లను ఆడియన్స్ రిజెక్ట్ చేసినట్టు కాదు. కానీ ఎంత గ్లామర్ ఉన్నప్పటికీ హీరోయిన్స్ ఇతర భాషలను వెతుక్కుంటూ వెళ్ళిపోవాల్సిన పరిస్థితి వస్తోంది.కృతి శెట్టి, శ్రీలీల విషయానికి వస్తే... గ్లామర్, నటన, డాన్స్... ఇలా ఎందులోను వారిని పక్కన పెట్టలేం. హిట్ సినిమాతోనే వారి ఎంట్రీ జరిగింది. కానీ చాలా ఫాస్టుగా తెలుగులో వాళ్ల కెరియర్ మసకబారిపోయే పరిస్థితి వచ్చింది. నిధి అగర్వాల్, కేతిక శర్మ, నేహా శెట్టి... ఇలాంటి బ్యూటీలకు ఛాన్సులు లేకపోవడం విచారించదగిన విషయం. ఈ కుర్ర హీరోయిన్లు కుదురుకోలేకపోతుండటం అభిమానులకు మాత్రం నిరాశను కలిగించే విషయమే.





# శ్రుతి హాసన్?

**కెరీర్ సీక్రెట్స్ తన పేరు ఫేక్ అంట!**
**నా పేరెంట్స్ ఎవరో తెలియకూడదని అనుకున్నా**
**అందుకే ఫేక్ పేరు పెట్టుకున్నా**



స్టార్ హీరో కమల్ హాసన్ కుమార్తె అయినప్పటికీ శ్రుతి హాసన్ ఇండస్ట్రీలో సొంత గుర్తింపుతో ఎదిగారు. ఆమె ప్రతిభ, హార్డ్?వర్క్?తో స్టార్ హీరోయిన్?గా పేరు సంపాదించారు. ప్రస్తుతం తెలుగు, తమిళంలో అగ్ర నటిగా కొనసాగుతున్నారు. ఆమె తమిళంసహా తెలుగులో పలు బ్లాక్?బస్టర్ సినిమాల్లో నటించి స్టార్ హోదా సొంతం చేసుకున్నారు. అయితే కెరీర్? ప్రారంభంలో తల్లిదండ్రుల పేర్లు ఉపయోగించకుండా, డ్యూప్లికేట్ పేరుతో అవకాశాల కోసం ప్రయత్నించినట్లు శ్రుతి చెప్పారు. ఇండస్ట్రీలో పెద్ద స్టార్లుగా ఉన్న వాళ్ల కీర్తి ప్రతిష్ఠలను వాడుకొని అవకాశాలు పొందాలని అనుకోలేదని ఆమె తెలిపారు. రీసెంట్?గా బెంగళూరులో జరిగిన మహిళా క్రికెట్ టోర్నీ ఈవెంట్‌కు హాజరైన శ్రుతిహాసన్ తన కెరీర్? సీక్రెట్స్ బయటపెట్టారు. 'నా చిన్నప్పుడు నా తల్లిదండ్రులు ఫేమస్, కానీ నేను కాదు. వాళ్ల కుమార్తెగా పెరగడంతోనే కీర్తి, ప్రతిష్ఠలు అంటే గ్రహించగలిగాను. అవి పొందాలంటే చాలా కష్టపడాలి. నా పేరెంట్స్ కష్టపడడం నేను చూశాను. మా నాన్న షఉటింగ్?కు వెళ్లడం, పాత్రల కోసం శిక్షణ పొందడం ఇలా కెరీర్?లో ఎంతో కృషి చేశారు' 'అయితే కీర్తి, ప్రతిష్ఠలు ఎవరికీ శాశ్వతం కాదని నేను నమ్ముతాను. నేను వాళ్ల పేరుతో కాకుండా సొంతంగా ఎదగాలని అనుకున్నా. వాళ్లపై ఆధారపడి కెరీర్ నిర్మించుకోవాలని అనుకోలేదు. ప్రేక్షకులు నన్ను నన్నుగా గుర్తించాలనుకున్నా. అందుకే కెరీర్? ప్రారంభంలో ఎవ్వరికీ తెలియకూడదని డ్యూప్లికేట్ పేరు పెట్టుకున్నా' అని శ్రుతి పేర్కొన్నారు.

# 'ఛావా'ను తెలుగులో రిలీజ్ చేస్తున్న గీతా ఆర్ట్స్... విడుదల తేదీ ప్రకటన!

**విక్కీ కౌశల్, లక్ష్మణ్ ఉటేకర్ కాంబోలో 'ఛావా'**
**శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన మూవీ**
**ఈ నెల 14న విడుదలైన సినిమాకు బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం**
**ప్రేక్షకుల కోరిక మేరకు తెలుగులో విడుదల చేస్తున్న గీతా ఆర్ట్స్**
**మార్చి 7న తెలుగులో రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటన**




బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్, రష్మిక జంటగా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఛావా'. మడాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించారు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ మూవీ తెరకెక్కిన విషయం తెలిసిందే. ఈ నెల 14న విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కాసులవర్షం కురిపిస్తోంది. 12 రోజుల్లోనే ఏకంగా రూ. 500 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇలా బాక్సాఫీస్ వద్ద దూసుకెళుతున్న ఛావాను ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఇప్పుడు తెలుగులో విడుదల చేస్తోంది. మార్చి 7న తెలుగులో రిలీజ్ చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. గొప్ప ప్రజాదరణ పొందిన శంభాజీ మహారాజ్ ఇతిహాస గాథ ఇప్పుడు తెలుగులో గర్జించడానికి సిద్ధంగా ఉందని పేర్కొంది. ప్రేక్షకుల డిమాండ్ మేరకు తెలుగులో విడుదల చేస్తున్నట్లు గీతా ఆర్ట్స్ తెలిపింది. ఈ మేరకు ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసిన నిర్మాణ సంస్థ విడుదల తేదీని ఖరారు చేసింది.

# వేసవిలో 'ఆదిత్య 369' రీ రిలీజ్




నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన తొలి భారతీయ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' రీ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటలైజ్ చేసి రాబోయే వేసవిలో గ్రాండ్ రీ రిలీజ్‌కు ఏర్పాట్లు చేస్తున్నామని మేకర్లు ప్రకటించారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ నేపథ్యంలో వచ్చిన మొదటి సినిమాగా పేరొందిన ఈ చిత్రం శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణంలో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందింది. శ్రీకృష్ణదేవరాయులుగా నందమూరి బాలకృష్ణ నటన, సింగీతం దర్శకనైపుణ్యం, ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం గాత్రం–సమర్పణ, జంధ్యాల సంభాషణలు, ఇళయరాజా అద్భుత సంగీతం, శివలెంకకృష్ణప్రసాద్ నిర్మాణ విలువలు, ఇతర నటీనటుల ప్రతిభ, అబ్బురపర్చే సెట్స్, ఫైట్స్, దుస్తులు, నృత్యం ఇలా ప్రతిఒక్కరూ చరిత్రలో నిలిచిపోయేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దటంలో ముఖ్యపాత్రలు పోషించారు. వేసవిలో ఈ సినిమా అలరించటానికి తుదిమెరుగులు దిద్దుకుంటోందని మేకర్లు ప్రకటించారు.

# 40 ఇయర్స్ లవ్...

**క్యూట్ వీడియో షేర్ చేసిన ఉపాసన...**
**విషెస్ తెలుపుతున్న నెటిజన్లు!**



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ అర్ధాంగి, మెగా కోడలు ఉపాసన తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక క్యూట్ వీడియోను పోస్ట్ చేశారు. తన పేరెంట్స్ 40వ పెళ్లి రోజును పురస్కరించుకుని ఆమె ఈ వీడియోను షేర్ చేశారు. "40 ఇయర్స్ లవ్ అండ్ టుగెదర్‌నెస్... వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు అమ్మ, నాన్న. మాపై మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుంది" అంటూ ఉపాసన రాసుకొచ్చారు. దీంతో ఈ పోస్ట్ కాస్తా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీన్ని చూసిన మెగా అభిమానులు, నెటిజన్లు ఉపాసన పేరెంట్స్ కు విషెస్ తెలుపుతున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by AITHABATHULA RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: AITHABATHULA RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339